నిష్పక్షపాతంగా వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

శనివారం 08-06-2024 పేజీలు :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 59 రూ॥ 6.00

## మోదీ నాయకత్వానికి జనసేన మద్దతు



- దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అంటూ పవన్ కితాబు
- పవన్ తుఫాన్ అంటూ మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని

12 లో










- భవిష్యత్తు ఏపికి దొరికిన కొత్త గొప్ప నాయకత్వం.
- ఇకపై ఏపిలో ప్రాంతీయ పార్టీల చుట్టే రాజకీయం.
- జనసేన అధినేతే జనవిజేత!
- జనసేనుడి విశ్వరూపం!
- జనసేన ప్రభంజనం.
- నూటికి నూరు శాతం గెలుపు.
- చరిత్రలో సరికొత్త రికార్డు.
- పోటీ చేసిన అన్ని స్థానాలు గెలిచి చరిత్ర సృష్టించింది.

# తగ్గి...నెగ్గి!

## భవిష్యత్తులో పవన్ సీఎం కావడం ఖాయం



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

హైదరాబాద్,నేటిధాత్రి:
ఎక్కడ తగ్గాలో..ఎక్కడ నెగ్గాలో తెలిసిన వాడే గొప్పొడు అన్నట్లు పవన్ కళ్యాన్ నిజంగానే తగ్గినెగ్గాడు. తగ్గి నిలిచాడు. నిలిచి గెలిచాడు. గెలిచి చూపించాడు. తనేంటో తన పవర్ ఏమిటో మరోసారి నిరూపించాడు. తన సినీ జీవితంలోనే కాదు, రాజకీయాల్లో కూడా తానే నెంబర్ వన్ అని గెలిచి చూపించాడు. ఎత్తుపల్లాలు ఎవరికైనా సహజం. ఓటమి తెలిసిన వాడికే గెలుపు విలువ తెలుస్తుంది. ఒకసారి ఓడిన వారికే గెలవాలన్న కసి మరింత పెరుగుతంది. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాల్సివుంటుంది. గెలిచేందుకు పడాల్సిన శ్రమ కూడా తెలుస్తుంది. అప్పుడు విజయం కూడా ముంగిట్లో వచ్చి వాలుతుంది. ఇది జనసేనాదిపతి పవన్ కల్యాణ్ విషయంలో రుజువైంది. ఎందుకంటే రాజకీయాల్లో ఓటమిని చాలా మంది జీర్ణించుకోలేరు. పట్టుదలతో ముందుకు సాగలేరు. కొందరిని ఓటమి కుంగదీస్తే మరికొందరిలో మరింత కసి పెంచుతుంది. అదే పవన్ జీవితంలో విజయాన్ని అందించింది. ప్రధాని నరేంద్ర మోడీ అన్నట్లు పవన్ అంటే గాలి కాదు. తుఫాన్..ఒక రకంగా చెప్పాలంటే సునామీ అన్నారు. ఇది అక్షరాల నిజం. ఎందుకంటే ఆయన రాజకీయ జీవితం ఇప్పుడు మొదలైంది కాదు. రాత్రికి రాత్రి నాయకుడినౌతానని పవన్ కూడా అనుకోలేదు. ప్రజారాజ్యం పార్టీకి యువరాజ్యం అధ్యక్షుడైప్పుడే ఆయన రాజకీయాలను ఒంటబట్టించుకున్నాడు. కాని అప్పుడు పార్టీ గెలవకపోయేసరికి కొంతనిరాశకు లోనయ్యాడు. ప్రజారాజ్యం పార్టీని నడపలేక చిరంజీవి కాంగ్రెస్‌లో విలీనం చేసినప్పుడు అన్నతోనే విభేదించాడు. ఇది చాలా మందికి తెలియని అంశం. ఎందుకంటే పవన్ అంటే కసి. దేనినైనా సాధించాలన్న పట్టుదలకు నిదర్శనం. అందుకే ఎక్కడ పోగొట్టుకున్నామో...అక్కడే వెతుక్కోవాలనుకున్నాడు.

### రాత్రికి రాత్రి రాజకీయాలు ఏలడం సాధ్యం కాదని గ్రహించాడు.

తెలుగు తెరను మూడు దశాబ్దాల పాటు ఏలిన చిరంజీవికే రాజకీయాలు సాధ్యం కాలేదు. అలాంటప్పుడు తానేంత కష్టపడాలో పవన్‌కు బోధపడింది. అందుకే ఆయన ఒక్కొ మెట్టు ఎలా ఎక్కాలో అన్నదానిపైనే గురి పెట్టాడు. దానిని అర్థం చేసుకోలేని వాళ్లు పదే పదే పవన్‌ను అనేక సందర్భాలలో ఎత్తి పొడిచే ప్రయత్నం చేశారు. కాని పవన్ ఏనాడు కుంగిపోలేదు. విమర్శలను నుంచి మరింత నాయకత్వానికి పదును పెంచుకున్నాడు. అటు సినిమాలు, ఇటు రాజకీయాలు చేస్తూ రెండు పడవల ప్రయాణం కూడా చేశాడు. దాంతో ఆయనను టైమ్‌పాస్ లీడర్ అన్నారు. ప్యాకేజీ స్టార్ అన్నారు. చంద్రబాబు దత్త పుత్రుడు అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని చేసినా ఆయన అనుకున్న లక్ష్యం చేరుకునేందుకు, ఎంచుకున్న గమ్యం చేరేందుకు ఒక పథకం ప్రకారం ముందుకు వెళ్లాడు. ఆయన రాజకీయ జీవితంలో కొన్ని ఆసక్తిరమైన అంశాలు అనేకం వున్నాయి. పవన్ కల్యాణ్ ముందు చూపు ఎంతో గొప్పదని చెప్పకతప్పదు. 2014లో రెండు రాష్ట్రాలు విడిపోయినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పోటీ చేయలేదు. కాకపోతే తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించాడు. కాని ఎన్నికల్లో పోటీ చేయలేదు. కనీసం పవన్ కూడా పోటీ చేయడానికి ఇష్టపడలేదు. కారణం కొత్త రాష్ట్రం జగన్ లాంటి నాయకుడి చేతిలోకి వెళ్లే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అంధకారమౌతుందని ఊహించాడు. తర్వాత అదే జరిగింది. అయితే 2014 తర్వాత తెలుగుదేశం, జనసేన, బిజేపి పొత్తుతో వెళ్లాయి. అధికారంలోకి వచ్చాయి. కాని ప్రభుత్వంలో ఎలాంటి నిర్ణయాలకు పవన్‌కు తావు లేకుండాపోయింది. పైగా కేంద్రం నుంచి పెద్దగా సహకారం అందలేదు.దాంతో ముందు పవన్ కేంద్రం మీద అసంతృప్తి వెల్లగక్కాడు.

### ప్రత్యేక హెూదా ఇస్తామని మోసం చేయడాన్ని ఆయన భహిరంగంగానే విమర్శించారు.

ప్రత్యేక ప్యాకేజీ రెండు లక్షల కోట్లు ఇస్తామంటే రెండు పాచి పోయిన లడ్డూలంటూ కేంద్రాన్ని దుయ్యబట్టాడు. అది తెలుగుదేశం రాజకీయం మీద కూడా తీవ్రప్రభావం చూపింది. కారణాలు ఏవైనా తర్వాత 2019 ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోరిక మేరకు ఎన్నికల్లో పోటీచేశారు. మూడు పార్టీలు ఎన్నికల్లో తలపడ్డాయి. దాంతో జగన్ లాభపడ్డాడు. ఒక్కఛాన్స్ అంటూ జగన్ చేసిన విజ్ఞప్తిని ప్రజలు ఆశీర్వదించారు. తెలుగుదేశంపార్టీని, జనసేనను కాదనుకున్నారు. పవన్ కల్యాణ్‌ను ఏకంగా రెండు చోట్ల పోటీ ఓడిపోయారు. కనీసం ఒక్క చోట కూడా ప్రజలు గెలిపించలేదు. అది పవన్‌లో మరింత కసిని పెంచింది. ఐదేళ్లపాటు ఆయన సీరియస్ రాజకీయాలు చేయానుకున్నారు. లక్ష్యంతో ముందుకు సాగారు. జగన్‌ను ఎదుర్కొవాలంటే ఒంటరి పోరాటం చేసే సమయం ఇది కాదని నిర్ణయం తీసుకున్నారు. ఏపి పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిందని గ్రహించాడు. తెలుగుదేశంతో పొత్తుకు ఆనాడే మళ్లీ బిజాలు వేశాడు. ఎన్నికలకు రెండేళ్ల ముందే సంకేతాలు పంపుతూ వచ్చాడు. దీనిని వైసిపి రాద్దాంతం చేయాల్సినంత చేసింది. అయినా పవన్ ఎక్కడా వెరవలేదు. ప్రతిసారి జగన్ పాలనపై విరుచుకుపడుతూ వచ్చారు. అడుగడుగునా జగన్‌ను నిలదీస్తూ వచ్చాడు. ఒక్కొక్కరి తాట తీస్తానంటూ బెదిరిస్తూ వచ్చారు. ఇది జగన్ పాలన నచ్చని వారికి బాగా నచ్చింది. ఇదే క్రమంలో బైబై జగన్ అంటూ పవన్ చేసిన స్లోగన్లు బాగా జనంలోకి వెళ్లాయి. ఇక పవన్ వ్యక్తిగత జీవితాన్ని పదే పదే ప్రశ్నిస్తే ఏకంగా జగన్ నువ్వు నాలుగో బార్యగా వుంటానంటే అభ్యంతరం లేదంటూ పవన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలా జగన్ మీద ఆధిపత్యం సాధిస్తూ వచ్చారు. ఇది పవన్ అభిమానుల్లో మరింత ఆత్మస్థైరం నింపుతూ వచ్చింది. పవన్ అభిమానుల్లో ఆశలు రేపింది. పవన్ నాయకత్వం మీద మరింత నమ్మకం ఏర్పడింది. చంద్రబాబును జైలుకు పంపడం వంటి పరిణామాలు జరిగిన నేపథ్యంలో పవన్ తోడుగా నిలవడం వంటి అంశాలు తెలుగు సమాజాన్ని కదిలించాయి. ప్రజలు పవన్ వైపు ఆలోచించేలా చేశాయి. ఇక అప్పటి నుంచి పవన్ తన ప్రతాపాన్ని మరింత చూపిస్తూ వచ్చారు. వారాహితో సాగించిన పర్యటనలు గొప్పగా సాగాయి.

### నిజంగా పవన్ సునామీయే. ఏ పార్టీ అయినా ఏ ఎన్నికల్లోనైనా పోటీ చేసిన అన్ని స్థానాలు గెలవడం అన్నది ఎవరికీ సాధ్యం ఏనాడు సాధ్యం కాలేదు.

కాని ఒక్క పవన్‌కుమాత్రమే సాధ్యమైంది. ఎక్కడ తగ్గాలో...ఎక్కడ నెగ్గాలో అన్నది ఇక్కడ కూడా పవన్ విజ్ఞతను చూపించింది. పొత్తు ధర్మంలో భాగంగా తెలుగుదేశంపార్టీ 25 సీట్లు ఇచ్చేందుకు అంగీకరించింది. దాంతో జగన్ పార్టీ పావలా అంటూ ఎద్దేవా చేశారు. దాంతో తెలుగుదేశం పార్టీ 24 సీట్లు జనసేనకు ఇచ్చింది. అందులో మూడు సీట్లు బిజేపికి ఇవ్వాలని షరతు పెట్టింది. అయినా పవన్ ప్రశ్నించలేదు. తెలుగుదేశం చెప్పినట్లుగానే విన్నాడు. ఇచ్చిన 24 సీట్లలో మూడు బిజేపికి ఇచ్చి, 21 సీట్లలో పోటీ చేశారు. 21కి 21 గెలిచారు. ఇదీ విజయంమంటే.. అని నిరూపించారు. పార్లమెంటు సీట్లు కేవలం 2 మాత్రమే ఇచ్చారు. ఆ రెండు సీట్లు కూడా జనసేన గెలవడం అంటే మాటలు కాదు. ఒక రకంగా చెప్పాలంటే కూటమి విజయంలో పవన్ పాత్ర చాలా గొప్పది. పెద్దది. పవన్ వల్లనే తెలుగుదేశం పార్టీకి ఇంతటి ఘన విజయం సాధ్యమైందని చెప్పడంలో సందేహం లేదు. అసలు పదేళ్లలో ఏపికి ఏం చేయని బిజేపికి కూడా ఓట్లు పడడం, సీట్లు రావడం అంటే మామూలు విషయం కాదు. తెలుగుదేశం పార్టీ బిజేపిపొత్తుకోసం ప్రయత్నం చేసినప్పుడు అందరూ బాబు నిర్ణయం తప్పన్నారు. కాని పవన్ అప్పటికే బిజేపితో కొనసాగుతున్నారు. ఏపికి స్పెషల్ స్టేటస్ ఇస్తామన్న కాంగ్రెస్‌ను చంద్రబాబు పట్టించుకోలేదు. పవన్ పట్టించుకోలేదు. ఎందుకంటే రాష్ట్రాన్ని విడదీసిన పార్టీగా కాంగ్రెస్ మీద కోపం ప్రజల్లో ఇంకా తగ్గలేదు. పైగా దేశంలో బిజేపి గెలుపు అవకాశాలే కనిపిస్తున్న సంగతి తెలిసి, తెలిసి చంద్రబాబు లాంటి నాయకుడు కాంగ్రెస్‌వైపు చూడలేదు. నిజంగానే దేశ వ్యాప్తంగా బిజేపి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్న సంకేతాలు వుంటే అప్పుడు పరిస్థితి వేరుగా వుండేదేమో!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- పదహారేళ్ళ కష్టం నుంచి వచ్చిన విజయం.
- ప్రజా రాజ్యం నుంచి మొదలైన రాజకీయ ప్రస్థానం.
- 2014 జనసేన ఆవిర్భావం.
- పదేళ్ల సుదీర్ఘ పోరాటం.
- పోటీ చేసిన రెండు చోట్ల ఓటమి భారం.
- ఈసారి కసిగా చేసిన రాజకీయం.
- తానేంటో చూపిస్తానని పదే పదే చేసిన శపథం.
- ఇన్నాళ్లకి నెరవేరిన లక్ష్యం.

కాని గెలుపు వైపు వెళ్లడమే సరైన నిర్ణయం అనుకున్నారు. మళ్లీ 2014 పొత్తును తెరమీదకు తెచ్చారు. మూడు పార్టీలు కలిసి ముందుకు సాగాయి. అయితే భవిష్యత్తు ఏపిలో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలకే కీలకం కానున్నాయి. తమిళనాడు తరహా రాజకీయాలు ఏపిలో కూడా కనిపించనున్నాయి. జాతీయ పార్టీలకు భవిష్యత్తులో చోటు లేని రాజకీయాలు సాగనున్నాయి.

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



Saturday 7-6-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 59 Rs 6.00




# Here he is king..
# There He remains
# Kingmaker




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


- Candrababu dual role
- Victory always bow its head to a real warrior
- Defeat never reaches near to a brave man
- Experience gained him victory
- Proud engulfed Jagan
- Hurriedness kicked him back
- Unstable mentality caused to sink
- Harassments reversed
- Five years he never gone into the people
- Jagan never tried to meet people
- Instead Chandrababu continued to mingle with people
- He always struggled for the peoples welfare
- Now Chandrababu proved himself as peoples leader
- He continued his relentless struggle for the sake of Telugu people
- He never cared when sent to jail
- Never stopped his journey for people

HYDERABAD, NETIDHATHRI :

Really speaking luck is fully favoured Chandrababu. Even in this age he made whirl wind tour in Andhra Pradesh and created Political tsunami. In politics win and loss are very common but some victories create history. Such triumph exposes the real statesmanship of a leader. Generally everybody thinks about the normal success of any leader but never expect the unexpected victory which arrives like tsunami. From the beginning Telugudesam continue to create history by breaking its own records. Among such victories this can be said as unique one that even not expected by the party itself. This victory impact is such that, YSRCP is unable to get even opposition status in Assembly. Such type of epoch making victories was possible for only Telugudesam in two previous occasions. In1994 elections also Telugudesam victory engulfed all other parties in the wave it created. Then Congress party got only 26 seats in United Andhrapradesh which caused it to even lose its opposition status in the Assembly. Now Jagan also has been facing the same fate. In his forty years of political career Chandrababu always remained as a leader unopposed and played his politics in dominant manner. He always looked the win and loss in equal manner. Win never made him over joy and loss never created agony in him. In his political career Chandrababu never indulged in vindictive actions. If Chandrababu is such a politician, it might not possible for Jagan to do his 'padayatra'. After

3 లో



# Here he is king.. There He remains Kingmaker



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

Chandrababu for his forty years of political experience. Chandrababu patiently faced them during the time when it was not favour to him. In the hope of good days in future, Chandrababu had shown patience that may not possible for others. Even Y.S. Rajasekhar Reddy did not subjected Chandrababu in such harassments like Jagan inflicted. Y.S. Rajasekhar Reddy always tried to damage the self confidence of Chandrababu.

At one time Y.S.R. vowed to create trouble those will make, 'Chandrababu to lament for his birth'. Like that YSR threatened Chandrababu. Still he never went on back foot from the politics. He stood against his political opponents and fought every election without losing his self confidence. Every time he had shown his ability to fight. With his political 'Chanikya' principle moved forwards without caring anybody. Now he created a new history. He has excellent talent in estimating the future happening. Every expectation may not get success but cause to receive more number of victories. This has become true in the political life of Chandrababu. After division of United Andhra Pradesh, during 2014 elections Chandrababu made alliance with Pawan Kalyan and BJP and emerged victorious in those elections. Even people also wanted experienced leader in such precarious situation and voted in favour of Chandrababu. In this five year tenure he relentlessly worked hard for the sake of Andra Pradesh. He resorted to built Amaravathi a new state capital. Assembly and secretariat buildings constructions completed. He laid foundation stone for the capital city Amaravathi. Unfortunately BJP forgotten its election promises and showed its reluctance towards Amaravathi. It also kept aside the special status. It never had shown any interest on Polavaram. All these things made the people to turn against BJP. During 2019 elections alliance parties split and fought individually. At that time Jagan requested the people to give him a chance. He also made 'padayatra' and created hopes among people. Rely on his words people voted him to power. After coming to power Jagan bring forth the issue of three capital cities. He supported his argument by giving examples of countries in the world those have two or three capital cities. Finally Andhrapradesh remained without a specific capital. Jagan spoiled the Amaravathi and continued his rule without capital city. Even after five years he was in confidence to rule the state. He never expected that Chandrababu revival will be like tsunami. His coterie members also kept him in dark without revealing the fact that prevailing in the state. So Jagan remain in the illusion that he will continue in the power after elections. At this time Chandrababu studied the National politics and came to one conclusion that Congress has no chances to gain power.

Chandrababu is such a leader who knows well, where to bow head and where to rise? He finally came to one conclusion that for the sake of Telugu people it is better to have an alliance with BJP at National level. All most all political leaders of this party expressed their reluctance to make alliance with BJP and even suggested him to go along with Congress. With his perfect perception on National level he decided to move forward with BJP by making alliance with it. He never lost his enthusiasm, when BJP top leadership expressed its reluctance to give him appointment. Finally he got success in making alliance with it giving the number of seats it wanted. When Narendrabmodi did not raise the point of alliance with TDP, Chandrababu did not take it serious. Then his only aim was to achieve the power. Finally he achieved the victory that created heavy political storm not only in the state but also at National level.

At the time of Jagan in power, Chandrababu took the vow to enter the Assembly when he becomes Chief Minister. Immediately he went into the people. He continued to attack rule of Jagan and moved forwards along with Janasena. He gave the shape to the thoughts of Andhra Pradesh people and assured to implement them immediately after coming to power. People have total confidence on Chandrababu in building Amaravathi as Capital city. They also expressed their hope that Polavaram will be completed only under the leadership of Chandrababu. Without Chandrababu state remains like an orphan, is the strong opinion of the people. In previous elections people gave excellent opportunity to Jagan by giving him thumping majority. Now these same people have thrown Jagan in trash not even giving the seats those required to have opposition status in the Assembly. That is the power of the people. If want, they can rise any leader with their voting power in silent manner. When they turn against, the result will be disastrous for any leader or political party. They have the capacity to jeopardise the future of any leader who think himself as strong!

Scan QR to hear and read this news in our Netidhatri

నేటిధాత్రి ®
నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాల అప్డేట్

### 43 మంది సభ్యుల ఎలిమినేషన్ పూర్తి



**నల్లగొండ,నేటిధాత్రి:**
నల్లగొండ – వరంగల్ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక తుది ఫలితంపై ఉత్కంఠ కొనసాగుతోంది. మరి కొద్ది గంటల్లో పూర్తి స్థాయి ఫలితం వెలువడనుంది. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకు 43 మంది సభ్యుల ఎలిమినేషన్ పూర్తి అయింది. ఇప్పటి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 896 ఓట్లు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 598 ఓట్లు, బీజేపీ అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డికి 399 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి అశోక్ గౌడ్‌కు 218 ఓట్లు వచ్చాయి.
మొత్తంగా పరిశీలిస్తే..
కాంగ్రెస్ – 1,23,709 (తీన్మార్ మల్లన్న)
బీఆర్ఎస్ – 1,04,846 (రాకేష్ రెడ్డి)
బీజేపీ – 43,712 (ప్రేమెందర్ రెడ్డి)
అశోక్ పాలకూరి (స్వతంత్ర) – 29,915
కాంగ్రెస్ అభ్యర్థి మెజారిటీ – 18,863

శనివారం 08-06-2024 పేజీలు :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 59 రూ॥ 6.00



## సీడబ్ల్యూసీ భేటీ కోసం ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్

### రాష్ట్ర వ్యవహారాలపై కాంగ్రెస్ పెద్దలతో సమాలోచన

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లారు. శనివారం దిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ హాజరు కానున్నారు.

## ఎన్‌డిఏ పక్షనేతగా మోడీ ఏకగ్రీవం

▸▸ రాజ్‌నాథ్ ప్రతిపాదనకు అమిత్ షా మద్దతు



- ▸▸ మద్దతు తెలిపిన ఎన్‌డిఏ నేతలు బాబు, నితీశ్ తదితరులు
- ▸▸ మోడీ విజినరీ నేత అంటూ చంద్రబాబు పొగడ్తలు
- ▸▸ దేశానికి సరైన సమయంలో దొరికి సరైన నేత అంటూ కితాబు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నికయ్యాడు.పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్లమెంటరీ పక్ష సమావేశంలో ఎన్డీయే కూటమి ఈ మేరకు మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్డీయే పక్ష నేతగా మోడీ పేరును రాజనాధ్ సింగ్ ప్రతిపాదించగా అమిత్ షా, గడ్కరీ, కుమారస్వామి, చంద్రబాబు,నితీశ్ కుమార్ తదితర ఎన్డీఏ నేతలు బలపరిచారు. ఈ సమావేశానికి జనసేన అధినేత

12 లో



## ఎన్‌డీఏ అంటేనే సుపరిపాలన

- ▸▸ భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి ఇది
- ▸▸ ఇది విజయవంతమైన భాగస్వామ్యం
- ▸▸ పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం
- ▸▸ ఎన్‌డిఏ భేటీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

12 లో

## ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష



- ➤ ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి
- ➤ ఎల్ఆర్ఎస్ క్లియర్ చేయాలని నిర్ణయం
- ➤ వివిధ శాఖాధికారులతో భట్టి సమీక్ష

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప



## కల్తీ మద్యం ప్రవేశపెట్టొద్దు

### రేవంత్ రెడ్డికి క్రిశాంక్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రవేశపెట్టొద్దని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బహిరంగ లేఖ

8 లో



12 లో

## కాంగ్రెస్ గూటికి విశాల్ పాటిల్

- ➤ వందకు చేరిన కాంగ్రెస్ సీట్ల సంఖ్య
- ➤ స్వాగతించిన మల్లికార్జున ఖర్గే

## కులగణన చేయాలని మోడీని కోరుతా

### అవసరమైతే ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలుస్తా : మాజీ ఎంపి విహెచ్ వెల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కులగణన చేపట్టాలని ప్రధాని మోడీని కోరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు అన్నారు. ఈ మేరకు ఢిల్లీకి వెళ్లి మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి కులగణన చేయాలని డిమాండ్ చేస్తానని వి.హనుమంతరావు అన్నారు.కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ గెలవడంతో మరోసారి మోదీకి ప్రజలు అవకాశం ఇచ్చారని.. ఓటర్ల తీర్పును గౌరవిస్తామన్నారు. మోదీ ఓబీసీ ప్రధాని కానీ బడుగు బలహీనర్గాల సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. రిజర్వేషన్‌లో 50 శాతం సిలింగ్ ఎత్తివేస్తామని అన్నారన్నారు. ఈరోజు ఎన్డీఏ కూటమి కీ రోల్‌లో జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని చెప్పారు. మోదీ వారికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీహార్‌లో నితీష్ కులగణన చేస్తే 67 శాతం రిజర్వేషన్ బీసీలకు వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఆలోచనను మోదీ కొనసాగించాలని కోరారు. ఓబీసీ కన్వీనర్‌గా తాను ఉండి రిజర్వేషన్ పెంచాలని మోదీని గతంలో కోరానని గుర్తుచేశారు. ఐఐటీలో కూడా రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని.. బిల్ పాస్ అయిందని తెలిపారు. మాండల్ కమిషన్ వచ్చింది కానీ బీసీలు చట్ట సభల్లో డబుల్ డిజిట్ కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నితీష్, చంద్రబాబులు కూడా అన్ని రాష్టాల్లో కుల గణన చేయాలని మోదీని కోరాలన్నారు. స్వాతంత్య్రం వచ్చి 70ఏళ్లు అవుతున్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు.



తెలంగాణలో కులగణన తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే.. బీసీలకు మేలు జరుగుతుందని.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కొంత ఆలస్యమైన కులగణన తర్వాతే రాష్ట్రంలో ఎన్నికలు పెట్టాలని కోరారు. అసెంబ్లీలో కులగణన బిల్లు పాస్ చేయించిన వెంటనే కులగణనను అమల్లోకి తీసుకురావాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌లు మోదీకి వేంకటేశ్వర స్వామి విగ్రహం అందజేశారని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా హామీని మోదీ ఇచ్చారని.. దానిని పట్టుబట్టి అమలు చేయించాలని కోరారు. మూడోసారి ఓబీసీ ప్రధానిగా మోదీ అవుతున్నారు కాబట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు.. సెన్సెక్స్ మీద ప్రభావం చూపాయని హనుమంతరావు పేర్కొన్నారు.



## సిరిసిల్ల సహకార బ్యాంక్ బీఆర్ఎస్ కైవసం

కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు

12 లో



## సంకీర్ణం నడిపే సత్తా మోడీకి లేదు

### కాంగ్రెస్ సీనియర్ నేత గౌరవ్ గొగోయ్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్రమోదీకి సంకీర్ణ సర్కారును నడిపే లక్షణాలు లేవని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆయన వచ్చే ఐదేళ్లలో పూర్తికాలం ప్రధానిగా కొనసాగడం సందేహాస్పదమే అని గొగోయ్ వ్యాఖ్యానించారు. సంకీర్ణ సర్కారును నడిపించడం

8 లో



12 లో

## ప్రజావాణి పునఃప్రారంభం

### ఆర్జీలు ఇచ్చిఏందుకు వచ్చిన జనం

## ఇద్దరు యువకులను కత్తులతో పొడిచి చంపిన బీజేపీ నేతలు..

### ధర్మం కోసం అంటూ రోజూ బాకా ఊదుకుంటూ యువతకు మీరు నేర్పింది హత్యారాజకీయాలేనా ఆచారి గారు..? అంటూ ఆర్ఎస్పీ నిలదీశారు.

**హైదరాబాద్,నేటిధాత్రి:**
వాట్సప్ గ్రూప్ నుండి తొలగించారని ఇద్దరు యువకులను బీజేపీ నేతలు కత్తులతో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. పది నిముషాలు సరదాగా కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాల్సింది పోయి, పక్కా ప్లాన్ ప్రకారం పదునైన కత్తులతో దాడి చేసి ఇద్దరు అమాయకులను బీజేపీ నేతలు హతమార్చడం దారుణమన్నారు ఆర్ఎస్పీ. దేశం కోసం.. ధర్మం కోసం అంటూ రోజూ బాకా ఊదుకుంటూ యువతకు మీరు నేర్పింది హత్యారాజకీయాలేనా ఆచారి గారు..? అంటూ ఆర్ఎస్పీ నిలదీశారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిన హత్య కాదు.. మేం



12 లో



12 లో

## ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా రాష్ట్రం

- ◆ రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి
- ◆ ప్రపంచ వరి సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



## సమస్యలను పరిష్కరిస్తాం

### ప్రజాభవన్‌లో కార్యక్రమం పునఃప్రారంభంలో చిన్నారెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సార్వత్రిక ఎన్నికల పక్రియ ముగియడంతో పాలనా పరమైన అడ్డంకులు తొలగాయని, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నా రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా

8 లో

## రేవంత్ పాలన ఎలా చేయాలో నేర్చుకోవాలి

### కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. ఉంటాను: మోత్కుపల్లి నర్సింహులు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. ఉంటాను అని సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు స్పష్టం చేశారు. దళితుడిగా ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. రేవంత్ ముఖ్యమంత్రి అవుతాడని చెప్పింది తానే. కానీ మొదటగా సీఎం మమ్మల్నే రోడ్డున పడేశారు. మాదిగలకు ఒక్కంటే ఒక్క ఎంపీ సీటు ఇవ్వలేదు. ఆరు గంటల పాటు సచివాలయంలో కూర్చున్న సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ఇన్నేండ్ల తన రాజకీయ జీవితంలో ఇంత అవమానం ఎక్కడ జరగలేదు. జగన్ అహంకారం వల్ల ఈ రోజు ఈ పరిస్థితి తెచ్చుకున్నాడు. ఎన్నికల హామీలను ఎందుకు ఇంకా నెరవేర్చలేదు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ దూరం అవుతుంది. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాడు. రేవంత్ పాలన ఎలా చేయాలో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి



రామంతాపూర్ ఘటనపై స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ

12 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
08-06-2024 శనివారం

## అఖిలపక్షం అధ్వర్యంలో జర్నలిస్టు కూతురు ప్రణీత సిందేకు సన్మానం



**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టు డి మాధవరావు సింధు జ్యోతి కూతురు డి ప్రణీత సిందే నీటిలో 549 / 720 ఏబీవీఎస్ లో సీటు సాధించినందుకు జర్నలిస్టు కూతురును అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఎంబిబిఎస్ లో సీట్ సాధించడంపై వనపర్తి పట్టణానికి గర్వకారణమని ప్రణీత సిందేను అభినందించారు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచిర్యాంకులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పనుల్లో జాప్యం సహించేది లేదు

## వర్షాలు ప్రారంభానికి ముందు పనులు పూర్తి కావాలి : మంత్రి ఉత్తం

- అన్నారం లక్ష్మి బ్యారేజ్ పనులను పరిశీలించిన ఉత్తంకుమార్ రెడ్డి.
- బ్యారేజ్ నీటి సమస్యను, మంత్రి దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు.
- బీఆర్ఎస్ ప్రభుత్వం సెంట్ భూమి లేకుండా చేసింది. గ్రామస్తులు ఆవేదన.
- కరకట్ట నిర్మించి రైతులకు ఆదుకోవాలి, మంత్రికి విజ్ఞప్తి చేసిన గ్రామస్తులు.

**మహాదేవపూర్ - నేటిధాత్రి :**
లక్ష్మీ బ్యారేజ్ పనుల్లో జాప్యం చేయకూడదని వర్షా కాలానికి ముందు పనులు పూర్తి కావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ అన్నారు. శుక్రవారం రోజున మేడిగడ్డ మూడవ విడత పరిశీలన కార్యక్రమంలో భాగంగా జస్టిస్ ఘోష్ తో కలిసి సుందిళ్ల బ్యారేజ్ పరిశీలించిన అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం అన్నారం లక్ష్మీ బ్యారేజ్ ను సందర్శించడం జరిగింది. లక్ష్మీ బ్యారేజ్ సందర్శన కొరకు వచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి లక్ష్మి బ్యారేజ్ 34వ పిల్లర్ డౌన్ స్ట్రీమ్ వద్ద చేపడుతున్న కౌంటింగ్ పనులను పరిశీలించడం జరిగింది. అలాగే పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వివరించడం జరిగింది.
అలాగే లక్ష్మి బ్యారేజ్ అప్ స్ట్రీమ్ లో తొలగించిన ఇసుక మేటులను అలాగే సిసి బ్లాక్ ల పనులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలి ంచారు. స్థానిక ఇంజనీరింగ్ అధికారులు, స్థానికంగా ఉన్న రైతులు బ్యారేజ్ వర్షాకాలంలో వందల ఎకరాల పంటలు నష్టపోవడం జరుగుతుందని అనేకమార్లు అధికారులకు వీటి విడుదల సమయంలో తమకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పిన బ్యారేజ్ ఏ వైపున నీళ్లు వదిలిన పంట పొలాల్లో వచ్చి నష్టపోవడం జరుగుతుందని మంత్రికి తెలిపారు. గత ప్రభుత్వం తమకు ఏమీ చెప్పకుండా భూములు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు తమ భూములకు పరిహారం కూడా అంత లేదని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందే మీకు రకని మంత్రి స్థానికుల సమస్యలకు సమాధానం ఇస్తూ వారితో ఆప్యాయంగా పలకరించారు. అన్నారం సరస్వతి బ్యారేజ్ మరమ్మతు పనులకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరలో పనుల్లో పురోగతి పెంచాలని ఇంజనీరింగ్ అధికారులు





అలాగే నిర్మాణ సంస్థ ప్రతినిధులకు మంత్రి సూచించారు.
గుండ్రాజ్ పల్లి గ్రామస్తులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గత ప్రభుత్వం తమ భూములను లాక్కొని అన్యాయం చేసిందని నేడు సెంటు భూమి లేకుండా చేసిందని మంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి అవార్డు అనేది తెలవదని కాన్సెట్ అవార్డు అన్న పేరు తెల్ల కాగితాలపై సంతకాలు పెట్టుకుని భూములు తీసుకోవడం జరిగిందని ప్రస్తుతం గ్రామంలో బతుకుదెరువులకు పక్క ఊరికి కూలీలకు వెళ్లే పరిస్థితి ఉందని, చెప్పుకుందాం అన్న ఎవరికి దగ్గరికి రానివ్వలేదని ఈరోజు మీ దగ్గరికి వచ్చి చెప్పుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని గుండ్రాజ్ పల్లి గ్రామస్తులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో మీకు జరిగిన నష్టాన్ని విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అక్కడి నుండి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ కు వెళ్లడం జరిగింది.
సరస్వతి బ్యారేజ్ పరిశీలన కొరకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి అన్నారం గ్రామస్తులు రైతులు బ్యారేజ్ దిగువ ఉన్న భూముల రక్షణ కోసం దిగువ 10 కిలోమీటర్ల మేరకు కరకట్ట నిర్మించాలని, సంద్రుపల్లి నాగేపల్లి మద్దుల పల్లి పలువుల కుంట్లం గ్రామాలకు ఆర్ అండ్ బి లో తీసుక రావాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. వారి సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. మంత్రిని వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంచినీళ్ల దుర్గయ్య కాటారం మండల అధ్యక్షుడు ప్రభాకర్ మాజీ సర్పంచ్ రమా, శేఖర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, నగేష్ యాదవ్, సంతోష్, మహేష్, సమ్మయ్య, తోపాటు ఇతర గ్రామస్తులు రైతులు ఉన్నారు.

## ఏకో పార్కులో డబ్బులు చెల్లించి టికెట్ ఉంటేనే అనుమతి



**వనపర్తి, నేటిదాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఏకో పార్కులో డబ్బులు చెల్లించి టికెట్ ఉంటేనే లోపలికి అనుమతి ఉంటుందని కో ఏకో పార్క్ నిర్వహణ వారు చెప్పారని మార్నింగ్ వాకింగ్ టీం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మార్నింగ్ వాకింగ్ చేసే వారికి ఉదయం5గంటల నుండి 8 గంటల వరకు ఎలాంటి డబ్బులు టికెట్ లేకుండా ఉచితంగా అవకాశం కల్పించారని. అలాంటి పరిస్థితులు ఇప్పుడు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నుండి ఎకో పార్క్ దగ్గర డబ్బులు చెల్లించి టికెట్ తీసుకునే వారికి మాత్రమే ఏకో పార్కులోకి అనుమతి ఉంటుందని ఫారెస్ట్ అధికారులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఫారెస్ట్ అధికారులు స్పందించి మార్నింగ్ వాకింగ్ చేసే వారికి ఎలాంటి టికెట్ డబ్బులు చెల్లించకుండా మార్నింగ్ వాకింగ్ చేసే వారికి ఎకో పార్క్ లోకి అనుమతి మార్నింగ్ వాకింగ్ సభ్యులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## లారీ యజమానుల, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
లారీ యజమానుల, కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. (శుక్రవారం) భూపాలపల్లి పట్టణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం లారీ అసోసియేషన్ కార్యాలయంలో టెంకాయ కొట్టి, వేదికపై నూతనంగా ఎన్నికైన ఐదుగురు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మేకల చంద్రయ్య ప్రధాన కార్యదర్శిగా అన్వర్ పాషా ఉపాధ్యక్షులుగా సురేందర్ సహాయ కార్యదర్శిగా ఎనగంటి రమేష్ తక్కెళ్ళపల్లి తిరుపతిరావు ఎన్నికైనారు అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం సంఘం అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. లారీ యజమానులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెన్నంటే ఉండి కాపాడుకున్నామన్నారు. లారీల మీద ఆధారపడి వందలాది కార్మికుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమం కొరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, లారీ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎంపీగా ఓడినా ప్రజల కోసం పనిచేస్తా

### పట్నం సునీత మహేందర్ రెడ్డి



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవం తత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్ల మెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేం దుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పిం చారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీ ఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయా నని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందు తుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుంద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణ ఉద్యమంలో అసు వులు బాసిన అమరుల కుటుంబా లను ఆదుకుంటారని అన్నారు. ఉద్య మంలో పోరాటం చేసిన ఉద్యమకా రులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరు గుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీని నిలబెట్టు కుంటుందని సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రజలకు మేలు జరుగు తుంద న్నారు. తాను ఎంపీగా ఓడి పోయి నప్ప టికీ ప్రజలకు అందుబాటులో ఉంటాను ప్రజల సమ స్యల కోసం ప్రజలకు ప్రభు త్వానికి వార ధిగా ఉంటూ. ప్రజలకు సేవ చేస్తూ. కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు అండగా ఉంటానన్నారు. నిరు పేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి, బిఆర్ఎస్ నాయ కులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సంద ర్భంగా తెలిపారు, కార్యక్రమంలో....పా ల్గొన్నవారు డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత, జోజమ్మ, అరవింద్ రెడ్డి, మేకల మైకల్ ,అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్కౌన్సిలర్, శైలేష్ యాదవ్, పొదుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్, ఆసిఫ్, బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య, సుందరి, లక్ష్మీ అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి, సుకన్య, తదితరులు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో కలిశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనించిన జడ్పీ చైర్మన్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని గర్భిణీగా ఉన్న సమయంలో కూడా 9 నెలల నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో చెక్ అప్ చేయించుకుంది. ఆరో తారీకు రాత్రి 10 గంటలకు నొప్పులు రావడంతో సామాన్య మహిళాగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి టెస్టులు చేయించుకున్నారు అనంతరం డాక్టర్స్ ఆపరేషన్ చేసి డెలివరీ చేశారు సర్కారు దావాఖానలో డెలివరీ చేయించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచిన జడ్పీ చైర్మన్ శ్రీహర్షిని అందరూ అభినందిస్తున్నారు ఇలాంటివారు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసుకోవడం వల్ల ప్రజలకు నమ్మకం పెరుగుతుందని నేటిజన్ ల అంటున్నారు డెలివరీ చేసిన డాక్టర్స్ కి కృతజ్ఞతలు తెలిపిన శ్రీ హర్షిని.

## తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ని కలిసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**జైపూర్, నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. చిన్న వయసులోనే పార్లమెంటులో అడుగు పెడుతున్నందుకు గడ్డం వంశీకృష్ణని దీపాదాస్ మున్షీ అభినందించారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### యుద్ధ ప్రాతిపదికన మినిస్టేడియం పనులు..



**వేములవాడ, నేటిధాత్రి :**
క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం వేములవాడ పట్టణంలో ప్రెస్ క్లబ్ సౌజన్యంతో సాయి క్రికెట్ టీం వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.. వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రికెట్



పోటీలకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు..గ్రామాల్లో గతంలో కబడ్డీ కోకో వాలీబాల్ వంటి క్రీడలను ఆడే వాళ్ళమన్నారు.. నేడు ఆధునిక ప్రపంచంలో క్రికెట్ విశ్వవ్యాప్తంగా అందరూ ఆదరిస్తున్నారని అన్నారు.. క్రీడలు అడటడం వలన సమస్యలను అధిగమించే ఒక శక్తి ఏర్పడుతుంది, క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు.. యువత గ్రామాల్లో క్రికెట తో పాటు ఇతర క్రీడల్లో రాణించాలని అన్నారు.. మన ప్రాంతంలోని క్రీడాకారులకు ఉపయోగపడేల అసంపూర్తిగా ఉన్న మిని స్టేడియాన్ని యుద్ధ ప్రతిపాదికన త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు..గత కాంగ్రెస్ పార్టీ హయంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు..మినీ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన క్రీడ సామాగ్రిని అందుబాటులోకి తెస్తాం అన్నారు.. వేములవాడ పట్టణ యువకులకు క్రికెట్ ఆడటానికి మైదానం కావాలంటే మర్రిపెల్లి ప్రాంతంలో మైదానానికి స్థల పరిశీలన జరుగుతుందన్నారు..ప్రభుత్వంఅన్ని గ్రామాల్లో ఓపన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందన్నారు..దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తోందన్నారు... క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు..

## శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి అభిషేకం



**వనపర్తి, నేటిదాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగ బం ది యాదగిరి చక్రవర్తి దేవేందర్ కుమార్ శెట్టి బొమ్మ రత్నయ్య శెట్టి అభిషేకం చేశారు ఈ సందర్భంగా నాగ నాగబంది యాదగిరి మాట్లాడుతూ ఈ నెల 12నుండి ప్రారంభము సందర్భంగా రాష్ట్రంలో పాఠశాలలో కళాశాలలో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా రేగుంట ప్రవీణ్ కుమాం



**మంచిర్యాల, నేటిదాత్రి :**
మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన రెగుంట ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ నియామక పత్రాన్ని అందచేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జాతీయ నాయకత్వాన్ని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలపై నిరంతరం పోరాడుతానాని ప్రవీణ్ కుమార్ తెలియజేసారు.

## సీపీఎంను ఆదరించి ఓట్లేసిన వారందరికీ ధన్యవాదాలు



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎంను ఆదరించి ఓట్లేసిన ప్రజలకు, మున్సిపల్ కార్మికులకు,గ్రామపంచాయతీ కార్మికులకు, అంగన్వాడి సిబ్బంది,ఆశాలు,వివో ఏలు,మధ్యాహ్న భోజన కార్మికులకు, మిషన్ భగీరథ కార్మికులకు, అహర్నిశలు శ్రమించినకార్యకర్తలకు, మీడియా ప్రతినిధులకు సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారంఆయన విలేకరులతో మాట్లాడుతూ, దేశంలో బిజెపి అనుసరిస్తున్నమతోన్మాదం,మహిళలపై దాడులు, మేధావులపై నిర్బంధం,అప్రజాస్వామికపరిపాలనబిజెపి అనుసరిస్తుందన్నారు.ప్రతినిత్యం పెరుగుతున్నచమురు, గ్యాస్ నిత్యవసర వస్తువులధరలు పెంచి, పేద ప్రజలపై భారం మోపిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, కార్పొరేట్ సంస్థలకుకట్టబెడుతున్నారనిఆయన అన్నారు.. సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిర్వహించిన పోరాటాలను ప్రజలకు వివరించామనిఆయన తెలిపారు.గెలుపోటములతో పని లేకుండా భవిష్యత్తు కాలంలో ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతామనివారు తెలిపారు.చందూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలనిఆయన అన్నారు. చండూరు ప్రభుత్వ ఆసుపత్రిలోమౌలిక వసతులు లేకరోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లోఓటు వేసినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడి సెంటర్ అధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఎస్సీ కాలనీ మూడవ అంగన్వాడి సెంటర్ టీచర్ ఆలూరి కోమల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం చేయడం జరిగింది తల్లులు పిల్లలతో పాటు ర్యాలీ తీస్తూ మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అంగన్వాడికి రావాలని అంగన్వాడీ వచ్చే పిల్లలకు ఒక పూట సంపూర్ణ భోజనం తో పాటు ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా సమ్మక్క తల్లులు శృతి శ్రీలత ముత్తమ్మ పిల్లలు ప్రియాన్సీ వరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలానికి చెందిన జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, మహమ్మద్ రఫీ మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన కోసం వచ్చిన రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వము ప్రాజెక్టుల పేరు చెప్పుకొని వేల కోట్లు కుంభకోణం చేసినటువంటి కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులు నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు కక్కుతి పడి వేలకోట్ల దోచుకున్నటువంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం జరిగింది అలాగే మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాకుండా తెలంగాణ ప్రజలు చెంప చెల్లుమనిపించారు ఇకనైనా కేసీఆర్ కేసీఆర్ కుటుంబం బుద్ధి తెచ్చుకొని తెలంగాణ రాష్ట్రంలో చేసినటువంటి తప్పులను ఒప్పుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పవలసిందిగా ఆయన కోరారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
08-06-2024 శనివారం

# గుడుంబా స్థావరాలపై దాడులు..




డెస్క్, నేటిధాత్రి :
మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం శుక్రవారం సూర్య తండాలో ఎక్సైజ్ సీఐ చిరంజీవి, ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. అనంతరం గుడుంబా తాగడం వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కార్యక్రమం చేపట్టి ఇక నుంచి ఎవరైనా సారాయి జోలికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోని అధికారులు

హసన్పర్తి, నేటిధాత్రి :
హనంకొండ జిల్లా హసన్పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని పరిసరాలను శుభ్రతను పట్టించుకోని అధికారులు మూడు గ్రామాలకు కలిపి ఉన్న ఒకే ఒక్క ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు కార్పొరేట్ విద్యాలయాలలో చదువుకొని విద్యార్థులు ,చదువుకుంటున్న పాఠశాలలో పెగడపల్లి గ్రామంకి సంబంధించిన డ్రైనేజీ స్కూలు ఆవరణంలో నుంచి తరగతి గదులకు ఆనుకొని వేయడం వలన ఆ నీరు పాఠశాల ఆవరణలో నిలవడం వలన విద్యార్థులు తరగతి గదులలో నిలువలేక పోతున్నారు. తరగతి గది కిటికీలకు వాసన రాకుండా అట్టలను అడ్డుపెట్టుకొని కాలం గడుపుతున్నారు. దీనికి సంబంధించి గ్రామ ప్రజలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు ఇప్పటివరకు చేపట్టలేదు. ఇప్పటికైనా విద్యార్థుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజ్ వ్యవస్థను స్కూల్ బయట నుండి నిర్మించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. స్కూల్ చుట్టూ ఉన్న గ్రామం ప్రజలు కూడా వారి ఇళ్లల్లో నిలువ లేక పోతున్నారు. వర్షాకాలం లో అయితే భారీగా వర్షం పడడంతో గ్రామంలో చెత్తాచెదారం ఊరి మోరి ద్వారా స్కూల్ ఆవరణలోకి భారీగా చేరుతుంది. క్రిమి కీటకాలు పాములు స్కూల్ తరగతి గదిలోకి కూడా రావడం జరిగింది. ఎంతోమంది విద్యార్థులు ఆ దుర్వాస వలన అనారో గ్యానికి గురై స్కూల్‌కి రాకుండా ఉన్న సందర్భాలు కూడా ఉన్నాయి. స్కూలు ఉపాధ్యాయులు ఆ దుర్వాసన వలన కూడా తరగతి గదులలో ఉండకుండా బయట ఎండలో విద్యార్థులకు పాఠాలు చెప్పే పరిస్థితి ఈరోజు ఈ ప్రభుత్వ పాఠశాలలో ఉంది .గత ఐదు సంవత్సరాల నుండి ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులకు నిమ్మకు నీరెత్తినట్టు కూడా లేదు. వీరి అలసత్వం వలన విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్నారు .దీనికి సంబంధించి చర్యలు తీసుకొని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.


బోయిని శ్రీనివాస్.
ఏబీవీపీ వరంగల్
మహానగర ఉపాధ్యక్షులు



# నిబంధనలు పాటించని నవయుగ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## హన్మకొండ విద్యాశాఖ సూపరింటెండెంట్‌కి ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం

హన్మకొండ, నేటిధాత్రి:
ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా పట్టణ పరిధిలోని నవయుగ ప్రవేట్ పాఠశాల పేర్లతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నవయుగ ప్రైవేట్ పాఠశాల పేరుతో అనుమతి ఉంటే దానికి భిన్నంగా గ్లోబల్ మైండ్, ఐఐటి మెడికల్, సీబీఎస్ఇ పేర్లతో ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ కాంప్లెక్స్ లో ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండానే గ్లోబల్ పేర్లతో పాఠశాల ఏర్పాటు చేసుకొని నగరంలోని ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేసుకొని ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు తీవ్ర నష్టం చేస్తున్నారని అన్నారు ఇట్టి విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ప్రభుత్వ నియమాలు పాటించని నవయుగ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ వినయ్ రఘు, రాజేందర్ ప్రవీణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మ సమాజ్ పార్టీ ప్రతిపాదించిన రాష్ట్ర చిహ్నాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించాలి



నడికూడ, నేటిధాత్రి:
ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈరోజు నడికూడ మండల తహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు బుస్స తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని మారుస్తూ ఆస్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలని ప్రకటించడాన్ని గమనించాం, దీన్ని మేము స్వాగతిస్తున్నాము వివిధ పార్టీల నుండి సంస్థల నుండి కూడా ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలుసుకున్నాము.అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుండి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నాం. మేము ప్రతిపాదిస్తున్న ఈ చిహ్నంలోని గొప్ప తనం ఏమిటంటే ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీని మరియు దాని నుండి గౌరవ డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ని ఈ చిహ్నం లో ఉంచాము. ఇది మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయం మరియు అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గంపై అణగారిన వర్గాల రాజ్యం కోసం హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న,సర్దార్ సర్వాయి పాపన్న,సమ్మక్క,సారలక్క, ల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచాము. ఈ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ భావననీ,పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తుంది భావితరాల తెలంగాణ ప్రజలకి స్ఫూర్తి అవుతుంది.తెలంగాణ వైభవోపేతమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అవుతుంది కాబట్టి ఈ చిహ్నాన్ని తమ ముందు (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ముందు) ధర్మ సమాజ్ పార్టీగా మేము ప్రతిపాదిస్తున్నము. తప్పకుండా దీనిని ఆమోదించి మీకు మీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల సమానత్వ భావన ఉందని తెలియజేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, మేకల ప్రవీణ్, దినేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలైన వైద్య సౌకర్యం కల్పించాలి

## మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు



నడికూడ, నేటిధాత్రి:
గత ప్రభుత్వం హయాంలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం నడికూడ మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స కేంద్రం( పీ హెచ్ సీ సెంటర్) ను సాంక్షన్ చేయించడం జరిగిందని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు తెలిపారు. ప్రారంభోత్సవ సమయంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున శంకు స్థాపన పనులు మధ్యలోనే ఆగిపోయాయి.దీనిని ఆసరాగా తీసుకున్న ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని పీ హెచ్ సీ ని తరలించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు సమాచారం అందడంతో దీనిపై పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నడికూడ మండల కేంద్రంలో పి హెచ్ సీ సెంటర్ ను పునరుద్ధ రించాలని దీనివలన మండల కేంద్రంలోని 14 గ్రామాల ప్రజలు అత్యవసర వైద్య సేవలు, ప్రాథమిక చికిత్సలు అందుతాయని సూచించారు.

# పాఠ్యపుస్తకాలు అందించిన ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



పరకాల, నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా పరకాల మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అన్ని తరగతుల పుస్తకాలు నోట్ బుక్కులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం మండలంలోని హైబోత్ పల్లి గ్రామంలో నర్సరీలో పెరిగిన మొక్కలు షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.అలాగే అంగన్వాడీ సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందించారా లేదా అడిగి రికార్డులను పరిశీలించారు. మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్,పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం నూతన చిహ్నంపై సూచనలు



హసన్ పర్తి / నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలని ప్రకటించడం పై ధర్మ సమాజ పార్టీ నూతన చిహ్నాన్ని రూపొందించింది. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షుడు రాహుల్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు మండల కమిటీలతో కలిసి మండల సీనియర్ అసిస్టెంట్ కు ప్రతిపాదిస్తున్న నమూనా చిహ్నాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వివిధ పార్టీల నుండి సంస్థల నుండి ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని ఆశిస్తు ఇందులో భాగంగానే ధర్మ సమాజం పార్టీ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి మేము ప్రతిపాదిస్తున్న ఈ చిహ్నంలోని గొప్పతనం ఏంటంటే ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని ఈ చిహ్నంలో ఉంచాము ఇది మన తెలంగాణ ప్రజలు ఎంతో గర్వించదగ్గ విషయం మరియు అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గంపై అనగా రిన వర్గాల రాజ్యం కోసం హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సామన్న, సర్దార్ సర్వాయి పాపన్న, సమ్మక్క, సారక్కల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రాతిపాదిక చిహ్నంలో ఉంచాం ఈ ప్రాతిపదికన చిహ్నంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తియని భావితరాల తెలంగాణ ప్రజలకు సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేకం అవుతుంది కాబట్టి దాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మసమాజ్ పార్టీగా మేము ప్రతిపాదిస్తున్న దీనిని ఆమోదించి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల సమైక్యవాదన గా ఉంటుందని అన్నారు.

# వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక



నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ పొనుగోటి గోపాల్, వేములపల్లి సుబ్బారావు, అధ్యక్షులుగా నాగిశెట్టి ప్రసాద్ ,ప్రధాన కార్యదర్శిగా మోతే ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా డాక్టర్ పెండెం భాస్కర్,కమిటీ సభ్యులుగా వెంకట్, రామ్ రాజ్,భాస్కర్ రెడ్డి,సురేష్ మరియు శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఉరుకులు పరుగుల ఒత్తిడిమయ జీవన విధానంలో నడక అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని క్రమం తప్పకుండా ప్రతీ ఒక్కరూ వాకింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గౌరవ అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ జిమ్ సెంటర్, యోగా కేంద్రాల అభివృద్ధి, వాకింగ్ ట్రాకుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.వాకింగ్ అసోసియేషన్ తరపున హరితహారం విద్యా, వైద్యపరంగా అవసరమైన పేదలకు సామాజిక కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, వీరారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణ, అమీన్, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రభాకర్, బద్రు, రవిందర్ వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ హబ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

**అదిలాబాద్ జిల్లా, నేటిధాత్రి :** ఆదిలాబాద్ పట్టణంలో విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రైస్ ఎడ్యుకేషన్ హబ్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తో కలిసి మాజీ మంత్రి జోగు రామన్న శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను హబ్ యాజమాన్యం శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట ఆదిలాబాద్ మునిసిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మరియు బోథ్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

## హెచ్ఎం అచ్చ సుదర్శన్



నడికూడ, నేటిధాత్రి:
మండలంలోని చర్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో రెండవ రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు హ్యాండ్ మైకు పట్టుకుని గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రత్యేకతలను తెలియజేస్తూ ఇల్లు ఇల్లు తిరుగుతూ విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తల్లి తండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య లభిస్తుందని ఆయన అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో మీ బిడ్డపై పెట్టే ఖర్చు ప్రస్తుతం పొదుపు చేసినట్లయితే వారి ఉన్నత చదువులకు ఉపయోగప దుతుందనిఅన్నారు.మన ఊరు మనబడి కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య,శీలం సరిత,తాళ్లపల్లి మంజుల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక ప్రకటించాలి

- రైతాంగ సమస్యల పరిష్కారానికై దశల వారి ఆందోళనలు.
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట, నేటిధాత్రి :
రైతాంగ సమస్యల పరిష్కారానికి సమగ్ర వ్యవసాయ పంటల రుణ ప్రణాళికలను తక్షణమే ప్రకటించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులు విత్తనాలు విత్తడానికి సిద్ధమైన ఇంతవరకు వ్యవసాయశాఖ గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ సమగ్రమైన అంచనాతో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు రుణాలు యంత్రాలు సమకూర్చకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. మరోవైపు విత్తన కంపెనీ యజమానులు, వ్యాపారులు, దళారులు కుమ్మక్కై రైతుల విత్తన అవసరాలను అమాయకత్వాన్ని గమనించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా రెట్టింపు ధరలతో రైతులకు విత్తనాలను విక్రయిస్తున్న అధికార యంత్రాంగం నామమాత్రపు తనిఖీలతో కాలం వెళ్లబుచ్చుతున్నారే తప్ప రైతులకు అవసరమైన విత్తనాలను సరఫరా చేయడంలో దృష్టి పెట్టడం లేదన్నారు. అలాగే రైతుల భూముల భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంటలు వేయాలో రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ కనీస శ్రద్ధ కనబరచకపోవడం సరైనది కాదని ఆరోపించారు. రైతుల పంటల పెట్టుబడికి ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చి బ్యాంకులో పంట రుణాలు ఇచ్చే విధంగా ఎస్ఎల్బిసి సమావేశపరిచి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు నడుచుకునేలా రైతులను ఆదుకునేలా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి రైతులు ఆధీనంలోని భూములను రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనర్హుల ఆధీనంలో ఆక్రమణకు గురైన వివిధ రకాల ప్రభుత్వ భూములు, శిఖం భూములను గుర్తించి రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు,మహమ్మద్ ఇస్మాయిల్, మోహన్, మానయ్య, వెంకటయ్య, కిషన్,కొమురయ్యలతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అతిథి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ



**వరంగల్/గీసుకొండ, నేటిధాత్రి :**
గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన సోషల్ మీడియా నాయకులు ఐలోని అభిషేక్ జన్మదిన%శీ% పురస్కరించుకొని అతిధి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అభిషేక్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొరపల్లి రాజేష్, రామరపు రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లిలో బడి బాట కార్యక్రమం



**ముత్తారం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీ సెంటర్ లో బడిబాట కార్యక్రమం 6వ తారీకు నుండి 19 తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని అంగన్వాడీ టీచర్ తిరుమల తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థుల సంఖ్యను పెంచడం దృష్టిలో పెట్టుకొని బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.గ్రామంలో ర్యాలీని నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా గ్రామంలోని అన్ని కుటుంబాలను సందర్శించి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలకు అంగన్వాడీ సెంటర్ కు వచ్చి సర్వతోముఖాభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## బాలానగర్ లో భారీ వర్షం

**డెస్క్, నేటిధాత్రి :**



హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం మొదలైంది. బాలానగర్లో శుక్రవారం మధ్యాహ్నం వాన దంచికొట్టింది. రోడ్ల మీదకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. చిరు వ్యాపారులు, పాదాచారులు ఇబ్బందులకు గురైయ్యారు.

## సుందిళ్ల బ్యారేజిని సందర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**జైపూర్, నేటిధాత్రి:**
సుందిళ్ళ బ్యారేజిని శుక్రవారం రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మండల కాంగ్రెస్ నేతలు కలిసి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ డ్యాం సేఫ్టీ నిపుణులు ఎన్ డి ఎస్ ఏ సూచనల మేరకు జరుగు తున్న మరమ్మత్తు, వరద ముప్పు నివారణ పనులను పర్యవీక్షించారు. బ్యారేజి పిల్లర్ల రక్షణ కొరకు పనులు వేగవంతంగా జరు గుతున్నాయని నిపుణులు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు. అలాగే నిపుణులు సూచనల మేరకు బ్యారేజీల పనులు యుద్ధ ప్రాతిపదికన జరుపడానికి సూచనలు చేసినట్టు తెలిపారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తమ్మిడిహట్టి ప్రాజెక్ట్ ను ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

## పెద్దమ్మతల్లి వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధికార ప్రతినిధి రవీందర్ రావు



**నర్సంపేట, నేటిధాత్రి :**
ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో కోయకుల ఆదివాసి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రవీందర్ రావు మాట్లాడుతూ ఆదివాసి కులస్తులు, అశోక్ నగర్ గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లి దయదక్షిణాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డి దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్, కోయ కుల సంఘం దొర వట్టం పేరుమన్న పటేల్, కొట్టెం నర్సయ్య, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కర్ల రాజేందర్, యూత్ కార్యదర్శి దొడ్ల మురళి,బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు సారయ్య, ఎస్సి సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాడి వెంకటేష్, ఈసం నర్సయ్య, బొంపల్లి అనిల్, దొడ్ల కిరణ్, ఏరూప లక్ష్మణ్, ఇరుప వీరస్వామి, గట్టి రవి, చెరుప శ్రీకాంత్, వజ్జ శ్రావణి, ఆదివాసి కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఏకగ్రీవ ఎన్నిక

**– చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి**

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా అడ్డగట్ల మురళిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. గురువారం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో 12 డివిజన్లకు గాను ఎనిమిది మంది బీఆర్ఎస్‌కు చెందిన అభ్యర్థులు గెలుపొందడంతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. సాయంత్రం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, టీఎస్ పిటిడిసి మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు, బొల్లి రామ్మోహన్, దార్నం లక్ష్మినారాయణ, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్, బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## యువత ఉద్యోగ అవకాశాల్ని అందిపుచ్చుకోవాలి

**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
యువత చెడు దారి పట్టకుండా ఉండేందుకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో సుమారు 60 కి పైగా కంపెనీల సహాయంతో వెయ్యికి పైగా ఉద్యోగ అవకాశాల కొరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలోని 10 th, Inter, any above degree , B.Tech ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతి యువకులు క్రింద ఇవ్వబడిన లింక్ https://me-qr.com/z0s8PfJt లో పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు.



## మద్యం మత్తులో ఇంట్లో ఫర్నీచర్ ధ్వంసం

**నిందితుడు కట్టయ్యకు 14 రోజులు రిమాండ్.**

**నర్సంపేట,నేటిధాత్రి :**
మద్యం మత్తులో ఇంట్లో చొరబడి భయాందోళనలకు గురిచేస్తూ ఫర్నీచర్ ధ్వంసం చేసిన సంఘటన దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో జరిగిన సంఘటనలో ఒక వ్యక్తి అరెస్టు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం దుగ్గొండి మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన పరికి కట్టయ్య మద్యం మత్తులో గిర్నిబావి గ్రామానికి వచ్చి రోడ్డుపై ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ చేతిలో ఇనుపరాడు పట్టుకుని బూరుగుల రమేష్ ఇంటి వద్దకు వెళ్ళాడు. అక్కడ వారిని బెదిరించి ఇంట్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశాడు.బాధితుని పిర్యాదు మేరకు పరికి కట్టపై కేసు నమోదు దర్యాప్తు అనంతరం చేసి శుక్రవారం నర్సంపేట కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. రౌడీ వేషాలు వేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై, భూ తగదాలలో గొడవలు పెట్టుకున్న , ప్రజాశాంతికి భంగం కలిగించే పనులు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై పరమేష్ హెచ్చరించారు.





## క్రీడాకారులను అభినందించిన క్రీడాకారుల అధికారి తూల రవి

**ములుగు (టౌన్), నేటిధాత్రి :**
తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6,7 తేదీలలో హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం క్రీడాకారులు 8 మెడల్స్ గెలుపొందారు. సంజన గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, వైష్ణవి దేవి సిల్వర్ మెడల్, హరి ప్రియ బ్రాంచ్ మెడల్, అప్రోచ్ సిల్వర్ మెడల్, మనీష్ బ్రాంచ్ మెడల్, రాధిక బ్రాంచ్ మెడల్, నిక్షిత బ్రాంచ్ మెడల్. ఈ క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి తుల రవి క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయని తెలంగాణ గవర్నమెంట్ లో క్రీడలకు 2% కల్పించింది ఎంబిబిఎస్, అగ్రికల్చర్ బీటెక్ వివిధ కాలేజీలలో క్రీడల సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయి క్రీడలు వల్ల ఆరోగ్యంగా ఉంటారు. జిల్లా లో క్రీడలను డెవలప్ చేయడం కోసం మేము కృషి చేస్తున్నాం జిల్లా క్రీడాకారులు రాష్ట్ర ,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు గెలుపొంది జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి. కోచ్ పర్వతాల కుమారస్వామి, మాట్లాడుతూ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6 ,7 తేదీలలో హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం క్రీడాకారులు 8 మెడల్స్ గెలుపొందారు. సంజన గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, వైష్ణవి దేవి సిల్వర్ మెడల్, హరి ప్రియ బ్రాంచ్ మెడల్, అప్రోచ్ సిల్వర్ మెడల్, మనీష్ బ్రాంచ్ మెడల్, రాధిక బ్రాంచ్ మెడల్, నిక్షిత బ్రాంచ్ మెడల్ ఈ క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి తుల రవి క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి తెలంగాణ గవర్నమెంట్ లో క్రీడలకు 2% కల్పించింది ఎంబిబిఎస్, అగ్రికల్చర్ బీటెక్ వివిధ కాలేజీలలో క్రీడల సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయి లాగనే క్రీడలు వల్ల ఆరోగ్యంగా ఉంటారు, జిల్లాలో క్రీడలను డెవలప్ చేయడం కోసం మేము కృషి చేస్తాను ఇలాగనే జిల్లా క్రీడాకారులు రాష్ట్ర ,జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు గెలుపొంది జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి, కోచ్ పర్వతాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- లక్కారంలో 2005 - 2006, ఎస్ఎస్సీ బ్యాచ్
- 18 సంవత్సరాల తరువాత ఒక్క చోట కలిసిన మిత్రులు



**ముత్తారం, నేటిధాత్రి :**
లక్కారం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2005-06 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 18 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేకరించి ఒకే వేదిక పై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, మెమొంటోస్‌తో ఘనంగా సన్మానించారు. 18 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డటువంటి మిత్రుల ందరికీ ఒక దగ్గరికి చేర్చటువంటి ప్రయత్నం చేసిన పూర్వ విద్యార్థులు బర్ల జ్యోతి, లావణ్య, కోమలత, శ్రీలత, సంధ్య, తిరుమల, రజిత, శైలజ, స్వరూప, కవిత కుమార్, శ్రీనివాస్ రాజు సతీష్ శ్రీను రూపేష్ నాగరాజు నరేష్ మహేష్,రవీందర్,ప్రభాకర్,స్వామి,పోషలు, ప్రసాద్ ,రమేష్,శ్రీనివాస్ ,అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా విచ్చేసిన, మాజీ ఎంపీపీ, అత్తే చంద్రమౌళి, మాట్లాడుతూ, పాఠశాల అధ్యాపకులను శంకర్ లింగం, చంద్రయ్య, బర్ల.శ్రీనివాస్, విజయలక్ష్మి గురువులను గత 18 సంవత్సరాల క్రితం పదవ తరగతి విద్యను బోధించిన తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు. వారి వద్ద క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి మరి కొంతమందికి సహాయం చేసే స్థాయిలో నిలబడినందుకు వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు.

## రాబోయే ఎన్నికల్లో యువతకు పెద్దపీట



**భారతీయ జనతా పార్టీలో చేరికలు..**

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట నియోజవర్గంలో రానున్న గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తామని భాజపా జిల్లా నాయకులు ,చేరికలు కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో 3వార్డ్ వల్లబ్ నగర్ కు చెందిన యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి భాజపాలో చేరినట్లు ప్రకటించారు. ఎలాంటి మచ్చలేని సేవా దృక్పక%శీ% కలిగి ఉండేవారిని ప్రజా ప్రతినిధులుగా తయారు చేస్తామని నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తామని తెలియజేశారు.పార్టీలో చేరిన తప్పెట్ల సతీష్ ,తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, కట్ల రామచందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ , బానోత్ వీరన్న ,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూర్ సందీప్,కొంకిసా విగ్నేష్ గౌడ్, నాగేందర్, ఠాకూర్, ప్రతిక్ష సింగ్, చిలువేరు అన్వేష్, కుసుమ భవాని శంకర్, సోషల్ మీడియా నర్సంపేట ఇన్చార్జ్ సామల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో కరెంట్ షాక్ తో రైతు మృతి గ్రామంలో అలుముకున్నాయి జీలకుంట గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ రెడ్డి వయసు 41 గురువారం రాత్రి వర్షం కురవడంతోటి తన ఇంటిలోనికి కరెంటు రాకపోవడంతో తడి కర్ర తీసుకొని కరెంటు పోల్ పై కార్బన్ వచ్చిందో ఏమో అని కర్రతోటి కదిలిస్తున్న తరుణంలో కర్రకు కరెంటు వచ్చి వెంటనే కింద పడిపోవడంతో వెంటనే భార్య లక్ష్మి చూసి అప్రమత్తమై విషయాన్ని తన మామకు తెలుపగానే వెంటనే ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందిన శ్రీనివాస్ రెడ్డిని చూసి చనిపోయాడని తెలపడంతో కుటుంబంలో ఒక్కసారి విషాద చాయలు అలుముకున్నాయి.మృతుడికి భార్య ఇద్దరు కొడుకులు మొదటి కొడుకు బీటెక్ చదువుతున్నాడు.చిన్న కొడుకు ఇంటర్ ఫస్టియర్ జాయిన్ అయ్యాడు.నిన్న మొన్నటిదాకా అందరితో కలివిడిగా తిరిగిన వ్యక్తి కరెంటు షాక్ తో మృతి చెందడంతో గ్రామంలో మరియు కుటుంబంలో విషాదం నెలకొంది.కుటుంబ పెద్ద చనిపోవడంతో భార్య విలపిస్తున్న తీరు చూసి గ్రామంలో పలువురినీ కంటతడి పెట్టించింది.విషయం తెలుసుకున్న ఎస్ఐ అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మృతుడి భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు.



## నాటి జ్ఞాపకాలు మరుపు రానివి

- 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం...
- 2003-04 బ్యాచ్ విద్యార్థులు



**నిజాంపేట, నేటిధాత్రి :**
20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు తోటి విద్యార్థులతో సమ్మేళనం ఏర్పాటు చేశారు.. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ఉన్నత పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం (2003-04) బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు ఆనాటి ఉపాధ్యాయులైన భాస్కర్, లక్ష్మణ్ లను సమ్మేళనానికి ఆహ్వానించారు. వారికి విద్యను బోధించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తోడ్పడిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు తమ తోటి స్నేహితులతో సంతోషంగా గడిపారు. గడిచిన రోజులు మళ్ళీ రావని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ శాండిల్య పదవీ కాలం మరో ఏడాది పొడిగింపు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్య పదవీ కాలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఆయన పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగి స్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ అయ్యాయి. జూన్ 1 నుంచే ఇవి అమల్లోకి వచ్చాయని సీఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 13న ఆయన టీన్యాబ్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.



## శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన అంగన్వాడీ నాయకులు



**నర్సంపేట, నేటిధాత్రి :**
రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, వాలంటరీ రిటైర్మెంట్ వాళ్లకి కూడా బెనిఫిట్స్ వర్తింపజేయాలని కోరుతూ మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణను తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లభారతి నేతృత్వంలో సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.వారి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 1975 లో ఐసిడిఎస్ ప్రారంభమైనప్పటి నుండి సుదీర్ఘ కాలం గా సేవలు అందించి రిటైర్ అవుతున్న అంగన్వాడీ టీచర్స్ కు లక్ష రూపాయలు, ఆయాలకు 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడంపై టీచర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. చాలీచాలని వేతనాలతో ఇన్నాళ్లు సేవలందించి వృద్ధాప్యంలో చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడవలసి వస్తుందని ఈ నేపథ్యంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి వేతనంలో సగం పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఉద్యోగానికి రాజీనామా చేసిన కూడా బెనిఫిట్స్ కల్పించాలని కోరడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అన్ని అంగన్వాడి కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడపాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, జనాభా ప్రాతిపదికన అదనపు టీచర్లను నియమించాలని,పెండింగ్ ఏరియర్స్, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించినట్లు భారతి వివరించారు.అనంతరం కమిషనర్ క్రాంతి వెస్లీని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి వేదవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, రాష్ట్ర నాయకులు రమాతార, ఎల్లమ్మ, శిరీష, రాధ పాల్గొన్నారు.

## కొత్తగూడ మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**కొత్తగూడ, నేటిధాత్రి :**
ములుగు నియోజకవర్గం పరిధిలోని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పలు గ్రామాలను శుక్రవారం నాడు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మోకాలపల్లి గ్రామంలోని పెద్దమ్మతల్లి బోనాల సందర్భంగా శివసత్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాదిరెడ్డిపల్లి లో గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎచగూడెం, ఓటాయి, రాంపూర్, కోనాపురంగ్రామాలో పర్యటించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగాయి. మళ్లీ అలాంటి సంఘటనలు పునరవృతం కాకుండ చూసుకోవాలని కోరారు. వర్షాలకు, వరదలకు ప్రజలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. స్థానికం నాయకులు ఏర్పటు చేసిన ప్రైవేట్ కార్యక్రమంలో హాజరు అయ్యారు. అదే విధంగా పలువురు రైతులు వ్యవసాయానికి పాకాల చెరువు నుండి రెండు పంటలకు నీళు అందించాలని వినతిప్రతం అందజేశారు.

# కల్తీ మద్యం ప్రవేశపెట్టొద్దు

## రేవంత్ రెడ్డికి క్రిశాంక్ బహిరంగ లేఖ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రవేశపెట్టొద్దని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని క్రిశాంక్ పేర్కొన్నారు. ఈ మేరకు బహిరంగ లేఖ విడుదల చేశారు. 21 మే 2024 మంత్రి జూపల్లి కృష్ణారావు ఎలాంటి మద్యం కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా వ్యాపారం చేయడానికి ప్రతిపాదనలు పెట్టలేదని చెప్పి ఎవరన్నా అలాంటి వార్తలు రాస్తే రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. బీఆర్ఎస్ 27 మే 2024న మంత్రి జూపల్లి కృష్ణారావు అబద్ధాన్ని బహిర్గతం చేస్తూ సోం డిస్టలరీస్ అనే సంస్థకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై మీడియా సమావేశం పెట్టిన అనంతరం జూపల్లి కృష్ణారావు నిజాన్ని ఒప్పుకొని సోమ్ డిస్టిలరీస్ కు అనుమతులు ఇవ్వడం వాస్తవమే. కానీ దానిపై మంత్రికి ఎలాంటి సమాచారం లేదు. అది బేవరేజ్ కార్పొరేషన్ యొక్క సొంత నిర్ణయం అని బాధ్యత రహితంగా పత్రికా ప్రకటన ద్వారా ప్రకటించారు.
సోమ్ డిస్టిలరీస్ సంస్థ రాష్ట్ర ఖజానాకు గండికొడుతూ, ప్రభుత్వ సంస్థల వద్ద రుణాలను తీసుకొని ఎగ్గొడుతూ, కల్తీ మద్యం వ్యాపారం చేయడంలో ప్రఖ్యాతిగాంచింది. మీకు ఈ బహిరంగ లేఖలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వారి కల్తీ బీరును ధ్వంసం చేసే చిత్రాన్ని కూడా జతపరిచినాము. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి కల్తీ మద్యం లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడారు. దయచేసి కమిషన్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ బీరును తయారు చేసే కంపెనీలకు అనుమతులు ఇచ్చి ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో అందుబాటులోకి తేవ వద్దని బీఆర్ఎస్ పార్టీ యొక్క మనవి. మా విజ్ఞప్తిని స్వీకరించి సోం డిస్టలరీస్ కి ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేస్తూ వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడుతారని భావిస్తున్నాం అని క్రిశాంక్ తన లేఖలో పేర్కొన్నారు.

# ప్రజల ఆశను శ్వాసగా చేసుకుని నడవాలి !



**డెస్క్,నేటిధాత్రి:**
ప్రజల ఆశను శ్వాసగా చేసుకుని ఎన్డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది. పదేళ్ల కాలం మోడీ పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇప్పుడే ఎన్డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవాలి. వాటిని ఎన్డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడంఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాక స్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాకుండా ఎలాంటి చర్చలు చేసినా, మేథోమథనం చేసినా ప్రజలు పట్టించుకోరని తాజా ఫలితాలు రుజువు చేశాయి. అందుకే బిజెపికి వాతలు పెట్టారు. 400 సీట్ల లక్ష్యం నెరవేరకుండా చేశారు. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. వీటిపైనే మేథోమధనం చేయాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. ప్రస్తుత గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగుతుందని అంతా ఆశిస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. అప్పుడే నమ్ముతారని గుర్తించాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఎవరూ కలలో కూడా ఊహించని రీతిలో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో గెలవడమే కాదు.. సీట్లు కూడా దక్కించుకుంది. కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ ఊదరగొట్టిన ప్రధాని మోడీ , ఇప్పుడు సమాధానం వెతుక్కోవల్సి వస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు శక్తివంతులు. ఎవరు ఎప్పుడు ఎలా ఆలోచిస్తారో చెప్పలేం. అందువల్ల ప్రజలు దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేయాలి. పార్టీలను దృష్టిలో పెటుటకుని కాదు అని గుర్తించాలి. దేశం కోసం ఏమైనా చేయగలరన్న నమ్మకం ప్రజల్లో కలిగితే గుండెల్లో పెట్టు కుంటారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామాలయ నిర్మాణం, ట్రిబుల్ తలాక్ రద్దు చేయాల్సిందే. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. వీటితో పాటు ప్రజలు బతకడం ఎలా అన్న ఆలోచన చేయకపోతే ప్రజలు ఈ చారిత్రాత్మక విజయాలు కూడా చిన్నవిగా కనిపిస్తామి. ఆకలి, నిరుద్యోగం ముందు ఈ విజయాలు పెద్విగా కనిపించవని బిజెపి నేతలు గుర్తించాలి. అందుకే మునుపటితో పోలిస్తే కాంగ్రెస్ చాలా బలపడిందన్నది మాత్రం గుర్తుంచుకోవాల్సిందే. ఇదంతా ప్రజల్ల వచ్చిన మార్పుగా గుర్తించి బిజెపి నేతలు ముందుకు సాగితేనే దేశ ప్రజలు స్వాగతిస్తారు. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం

## ప్రజాభవన్‌లో కార్యక్రమం పునఃప్రారంభంలో చిన్నారెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
సార్వత్రిక ఎన్నికల పక్రియ ముగియడంతో పాలనా పరమైన అడ్డంకులు తొలగాయని, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నా రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నుంచి పునః ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కారణంగా సుమారు 3 నెలల సుదీర్ఘ విరామం తరువాత ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. అన్ని విభాగాలకు సంబందించి మొత్తం 373 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120 దరఖాస్తులు, విధ్యా శాఖకు సంబందించి 43, మున్సిపల్ శాఖకు సంబందించి 43, హోం శాఖకు సంబందించి 29, పౌరసరఫరాల శాఖకు సంబందించి 18, ఇతర శాఖలకు సంబందించి 120 దరఖాస్తులు అందినట్లు ప్రజావాణి అధికార వర్గాలు తెలిపాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.

# మోడీ ఏక ఛత్రాధిపత్యానికి ఇక చెక్

- ఉమ్మడి పాలనలో ఏకపక్ష నిర్ణయాలు చెల్లవ్
- ఇప్పటికైనా మార్పుతో బిజెపి మారాలి

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దేశంలో అప్రతిహత నేతగా, తిరుగులేని నేతగా గణతికెక్కిన నరేంద్ర మోడీ ప్రధానిగా మనుగడ కోసం ఇతరులపై ఆధారపడవలసిన స్థితి వచ్చింది. భారత ప్రజాస్వామిక చైతన్యం కారణంగానే ఇలా జరిగింది. ఎంతటి వారైనా ప్రజల ముందు దిగదుడుపే అని నిరూపించిన సదర్భం ఇది. మోడీనే మోసి అలసిపోయిన బిజెపి నేతలకు కలలోనైనా ఊహించలేని పరిణామం ఇది. దేశవ్యాపితంగా ఏ ఒక్క ఎగ్జిట్ పోల్ కూడ చెప్పని స్థాయి లోకి ఆయనను, ఆయన పార్టీని పడగొట్టిన శక్తి ప్రజలదే. ప్రజలను కలవకుండా, ప్రతిపక్షాలతో చర్చించకుండా, పార్టీకి చెప్పకుండా తనకుతోచిన విధంగా ముందుకు సాగుతున్న తీరును ప్రజలు ఈసడించుకున్నారు. ఇక ఈ ఎన్నికల్లో మరో కీలక పరిణామం బిఆర్ఎస్, బిఎస్పి రాజకీయ చిత్రం నుంచి అదృశ్యమయ్యాయి. బిఆర్ఎస్‌గా మారి దేశ రాజకీయాలనే ప్రభావితం చేస్తామన్న కెసిఆర్ స్వంత నియోజకవర్గం లాంటి మెదక్ కూడా గెలవలేకపోయారు. అన్నాడిఎంకె కూడా మొత్తంగా మాయమైపోయింది. ఒడిషాలో బిజెడి కూడా బిజెపి విషయంలో ఊగిసలాడి చివరకు అధికారం పోగొట్టుకోవడమే గాక లోక్‌సభ ప్రాతినిధ్యం కూడా పోగొట్టుకుంది. ఉద్యమాలకూ ఎన్నికలకూ సంబంధం వుండదనే సిద్ధాంతాలు కూడా ఈ ఫలితాలతో తారుమారైనాయి. రైతాంగ ఉద్యమం నడిచిన చోట్ల బిజెపికి తీవ్రమైన దెబ్బ తగిలింది. మొత్తంగా వాతావరణంలో మార్పు తేవడంలోనూ ఆ ప్రభావం పడింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్, యు.పి, పశ్చిమ ప్రాంతంలో బిజెపి ఓటమికి ఈ ఉద్యమమే కారణంగా భావిస్తున్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం వంటి అంశాలను చర్చలోకి తేవడానికి ఆ వర్గాలను ఆకర్షించడానికి కారణమైనాయి. మైనార్టీలలో వచ్చిన మార్పు యు.పి ఫలితంలో కీలక పాత్ర వహించింది. ఏక వ్యక్తి కేంద్రంగా పని చేసే మోడీ మిశ్రమ ప్రభుత్వాన్ని నడపగలరా అనే సందేహాలు కూడా మీడియా బాహాటంగానే వ్యక్తం చేసింది. కార్పొరేట్ శక్తులు తమ ప్రయోజనాల కోసం ఎంతైనా ఒత్తిడి తెస్తుంటాయి. భారత రాజ్యాంగ రక్షణ అనే అంశాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని కాంగ్రెస్ చేసిన ప్రచారాన్ని ప్రజలు బలంగా నమ్మారు. దేశ చిత్రపటాన్ని మోడీ ముఖచిత్రంగా మార్చేసిన వైపరీత్యానికి తెర దిగింది. ఓ రకంగా చెప్పాలంటే పార్లమెంటులో ప్రజల తీర్పు మోడీ నైతిక పరాజయంగా చూడాలి. ఫాసిస్టు తరహా పాలనకు వ్యతిరేకంగా ప్రజల తీర్పుగా దీన్ని చూడాలి. దేశంలో ప్రజాస్వామిక విలువలను గౌరవించాలని తేల్చిచెప్పారు. ఇండియా' వేదికలో 99 స్థానాలతో కాంగ్రెస్ దాదాపు 40 శాతం ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ విధమైన పరిస్థితి వస్తుందని కమలనాథులు ముందుగా ఊహించలేదంటే వారు నేలవిడిచి సాము చేశారని చెప్పాలి. రాజ్యాంగం రాష్ట్రాల హక్కులు, లౌకిక తత్వం, రైతాంగ ఉద్యమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు కాకుండా కేవలం వ్యక్తిగతమైన, ఉద్వేగ భరితమైన అంశాలే ఓటర్లను నడిపిస్తాయనే అంచనాతో ఎన్నికల్లోకి వెళ్లిన బిజెపిని గట్టి దెబ్బ కొట్టారు. ఓటర్ల తీర్పు చూస్తే ఇవన్నీ ప్రభావం చూపించాయని అర్థమవుతుంది. త్తరాన, పశ్చిమాన బిజెపి ప్రాబల్యం తగ్గలేదనీ దక్షిణాన, తూర్పున మాత్రమే ఇతరుల ప్రభావం అధికమని భావింఇన వారికి కూడా ఈ ఫలితాలు చెంపదెబ్బలాంటివి. ఉత్తర భారతంలో మోడీ స్వయంగా పోటీ చేయడమే గాక ఆయనతో దీటైన ప్రధాని అభ్యర్థిగా చలామణి అయ్యే యోగి ఆదిత్యనాథ్ పాలించే యు.పి లో బిజెపి ఘోరంగా దెబ్బతిన్నది. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ప్రచారం, ప్రతిపక్షాలు వ్యతిరేకమనే ముద్ర ఆదుకోలేక పోయింది. యు.పి లో ప్రతిపక్షాల ముందు బిజెపి నిలువలేకపోయింది. గతంలో దానికి స్వంతంగా 62 స్థానాలు వస్తే ఈ సారి 33కు పడిపోయాయి. గతంలో అయిదు స్థానాలే వచ్చిన ఎస్.పి ఇప్పుడు 37తో మొదటి స్థానంలోకి వచ్చింది. ములాయం మరణానంతరం అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో ఇదే పెద్ద విజయం. బిఎస్పి వేరుగా పోటీ పెట్టి పూర్తిగా ఓడిపోయినా దాని వల్లనే 16 స్థానాలు బిజెపికి పోయాయి. లేకపోతే ఈ సంఖ్య మరింత అధికంగా వుండేది. బీహార్‌లోనూ కొంత ఫలితం వచ్చింది. ఇక బిజెపి కుట్రలతో ప్రలోభాలతో ప్రాంతీయ పార్టీలన్నిటినీ చీల్చిన మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ కూటమి పైచేయి సాధించి సీట్లు తెచ్చుకున్నది. బిజెపి 9 సీట్లకు పరిమితమైంది. మొత్తంపైన గతంలో దక్షిణాన 30 సీట్లు వుంటే ఇప్పుడు 41కి చేరాయి. మరో వంక 'ఇండియా' కు గతంలో 58 వుంటే ఇప్పుడు 74కు చేరాయి. ఇక తూర్పున ఒడిషాలో అధికారం, ఆధిక్యత రెండూ దక్కినా బెంగాల్‌లో బిజెపి గతంలోని స్థానాలు 12కు తగ్గాయి. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్ లలో బిజెపితో ముఖాముఖి పోటీలో కాంగ్రెస్ స్థానాలు గతంలో కంటే బాగానే పెరిగాయి. రాహుల్ గాంధీ యాత్రలు, కార్యక్రమాలు పార్టీలో కదలిక తేవడమే గాక ఆప్ కూడా కూటమితో కలసి రావడం తోడైంది. బీహార్‌లో ఆర్జెడి కూడా ముఖ్య పాత్ర వహించింది. ఈ విధంగా మొత్తంపైన ఎవరూ ఊహించని విధంగా 'ఇండియా' వేదిక బిజెపి, ఎన్‌డిఎకు దీటుగా నిలిచిందంటే ప్రజల మద్దతే కారణం.

# సంకీర్ణం నడిపే సత్తా మోడీకి లేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత గౌరవ్ గొగోయ్



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్రమోదీకి సంకీర్ణ సర్కారును నడిపే లక్షణాలు లేవని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆయన వచ్చే ఐదేళ్లలో పూర్తికాలం ప్రధానిగా కొనసాగడం సందేహాస్పదమే అని గొగోయ్ వ్యాఖ్యానించారు. సంకీర్ణ సర్కారును నడిపించడం అంత సులువు కాదని అభిప్రాయపడ్డారు. సంకీర్ణ సర్కారును పూర్తికాలం నడపాలంటే విశాల హృదయం ఉండాలని, ఎదుటివారి అభిప్రాయాలను ఓర్పుగా వినే మనసు ఉండాలని, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం ఉండాలని గౌరవ్ గొగోయ్ చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీలో ఈ లక్షణాలేవి లేవని ఆయన వ్యాఖ్యానించారు.
ప్రధాని నరేంద్రమోదీ సుదీర్ఘకాలం ప్రధానిగా ఎలా కొనసాగారో అర్థం కావడంలేదని గౌరవ్ గొగోయ్ అన్నారు. మోదీ కంటే రాహుల్‌గాంధీకి ఎక్కువ లోక్‌సభ స్థానాలు కట్టబెట్టిన ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వారణాసిలో మోదీకి వచ్చిన మెజారిటీ కంటే డబుల్ మెజారిటీ రాయ్‌బరేలీలో రాహుల్‌గాంధీకి వచ్చిందన్నారు. మోదీ ప్రధానిగా పనిచేసిన రెండు పర్యాయాలు బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నదని, కానీ ఈసారి మాత్రం బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాలేదని గౌరవ్ గుర్తుచేశారు. కాబట్టి ఇప్పుడు మిత్రపక్షాల అండతో ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుందని, ప్రధాని మోదీ ఐదేళ్లు ప్రభుత్వాన్ని నడపడంపై తనకు అత్యంత అనుమానంగా ఉందని గొగోయ్ చెప్పారు.

# 21 వరకు కవిత జ్యూడిషయల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు జ్యుడీషియల్ కస్డడీ కోరుతూ శుక్రవారం సీబీఐ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దీంతో మరోసారి కవితకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 21 వరకు రౌస్ అవెన్యూ కోర్టు కవితకు కస్డడీని పొడిగించింది. తదుపరి విచారణను జూన్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అదే రోజు సీబీఐ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌజ్ అవెన్యూ కోర్టు విచారణ జరపనున్నది. సీబీఐ కేసులో కవితపై దాఖలైన చార్జిషీట్‌ను కోర్టు విచారణకు తీసుకున్నది. తాను చదువుకోవడానికి కొత్తగా 9 పుస్తకాలు కావాలని కోర్టును కవిత కోరింది. కవిత అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది.

# ధనవంతుల జాబితాలో ఇద్దరూ ఇద్దరే

- తెలుగు రాష్ట్రాల్లో రిచెస్ట్ ఎంపిలు వారే
- పెమ్మసాని, కొండాల ఆస్తులు అనంతం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మన దేశంలోని కొత్తగా ఎన్నికైన ఎంపీల్లో అందరికన్నా ధనవంతులు తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసినప్పుడు ఆయా అభ్యర్థులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అత్యంత ధనవంతుడిగా గుంటూరుకు చెందిన టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో తెలంగాణకు చెందిన బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. తాజాగా ముగిసిన లోక్ సభ ఎన్నికల్లో వీరు ఇద్దరూ గెలవడంతో అత్యంత ధనవంతుడైన ఎంపీగా పెమ్మసాని నిలవగా.. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికలలో టీడీపీ కూటమి విజయం సాధించింది. 164 అసెంబ్లీ, 21 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంది. గుంటూరులో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గెలవడంతో దేశంలోనే ఆయన అత్యంత ధనిక ఎంపీగా నిలిచారు. ఆయన తన ఆస్తులను రూ. 5,705 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించారు. పెమ్మసాని ప్రొఫెషన్ డాక్టర్. అయితే, ఆయన ఇలా రూ.వేల కోట్లకు ఎలా అధిపతి అయ్యారనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది. పెమ్మసాని తన అఫిడవిట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం.. తన పేరుపై ఉన్న ఆస్తులు రూ.2 వేల కోట్ల పైచిలుకే. తన భార్య కోనేరు శ్రీరత్న పేరు మీద మరో రూ.2 వేల కోట్ల పైనే ఆస్తులు ఉన్నాయి. కుమారుడు అభినవ్ పేరు మీద దాదాపు రూ.500 కోట్ల ఆస్తులు.. కుమార్తె సహస్రకు మరో రూ.500 కోట్ల దాకా ఆస్తులు ఉన్నట్లు పెమ్మసాని అఫిడవిట్‌లో బయటపెట్టారు. ఇవికాక, రూ.72 కోట్ల విలువైన భూములు, బిల్డింగులు, తన భార్య పేరు మీద రూ.34.82 కోట్ల విలువైన భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబానికి చెందిన పెమ్మసానికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయనేది ఆసక్తిగా మారింది. పెమ్మసాని చంద్రశేఖర్ కు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయనే విషయం ఆయనే కొన్ని ఇంటర్వ్యూల్లో చెప్పారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెం సొంతూరు. మధ్య తరగతి కుటుంబంలోనే జన్మించారు. డాక్టర్ కావాలనే ఉద్దేశంతో 1993-94లో ఉస్మానియాలో సీటు సాధించారు. కష్టపడి చదువుకుని విదేశాలకు వెళ్లి.. అక్కడ తన ప్రతిభతో బిజినెస్‌లు చేశారు. 2000 ఏడాదిలో అమెరికాకు వెళ్లి.. జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలో ఐదేళ్లపాటు మెడికల్ టీచింగ్ ఫ్యాకల్టీగా ఉండేవారు. తాను సొంతంగా తయారు చేసిన మెడికల్ నోట్స్‌ను తక్కువ ధరకు ఆన్ లైన్‌లో అందించేవారు. అలా ఆదరణ బాగా దక్కింది. అలా యూవరల్డ్ ఆన్‌లైన్ ట్రైనింగ్ సంస్థను పెమ్మసాని మొదలుపెట్టారు. దీని ద్వారా నర్సింగ్, ఫార్మసీ, లా, బిజినెస్, అకౌంటింగ్ విభాగాల్లో లైసెన్సింగ్ పరీక్షలకు ట్రైనింగ్ ఇచ్చేవారు. పెమ్మసాని ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఎన్నారైలకు ఫ్రీగా వైద్య సేవలు అందించేవారు. వైద్య రంగం, దాని అనుబంధ రంగాల్లో అత్యధిక వ్యాపారాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి రూ.4,568 కోట్లతో రెండో ధనిక ఎంపీగా నిలిచారు. ఈయన కొండా వెంకట రంగారెడ్డి మనుమడే కాక, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు ప్రతాప్ సి.రెడ్డికి అల్లుడు. ఈయన 2024 ఎన్నికల అఫిడవిట్‌లో



పేర్కొన్న ఆస్తులు కూడా భారీగా పెరిగాయి. తాను గత పదేళ్ల క్రితం అఫిడవిట్ వివరించిన ఆస్తులకు, ఇప్పటికి చాలా పెరుగుదల ఉంది. 2019లో కూడా కొండా ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. అప్పటి అఫిడవిట్ లో తన ఆస్తులు రూ.895 కోట్లు అని అఫిడవిట్ లో పేర్కొన్నారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచినప్పుడు తన ఆస్తులను రూ.528 కోట్లుగా వెల్లడించారు. 2019లో పోలిస్తే ఈ 5 ఏళ్ల వ్యవధిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తుల విలువ 410 శాతం పెరిగినట్లుగా అర్థం అవుతోంది. చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అత్యధిక శాతం మెడికల్ రంగంలోనే చాలా పెట్టుబడులు ఉన్నాయి. కొండా విశ్వేశ్వర్ పేరు మీద రూ.1,178.72 కోట్ల ఆస్తులు, ఆయన భార్య సంగీత రెడ్డి పేరు మీద రూ.3,203.90 కోట్ల మేర ఆస్తులు ఉన్నాయి. అపోలో ఆసుపత్రిలోనే ఎకంగా రూ.2,577 కోట్ల విలువైన షేర్లు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 85 ఎకరాల వ్యవసాయ భూమి, చేవెళ్ల, హైదర్షాకోట్, స్నేహిత హిల్స్‌లో సాధారణ భూములు, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో కమర్షియల్ భవనాలు వీరికి ఉన్నాయి. ఇంకా మరెన్నో ఆస్తులు ఉన్నాయి.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట



**బెంగళూరు,నేటిధాత్రి:**
'పరువునష్టం కలిగించే' ప్రకటనలు వేయించినందుకు బిజెపి కర్నాటక శాఖ దాఖలు చేసిన కేసు సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెంగళూరులోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచురించిన ప్రకటనల్లో రాష్ట్రంలోని అప్పటి బిజెపి ప్రభుత్వం తన 2019-2023 పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పరువునష్టం కేసు సందర్భంగా కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ నెల 1న కోర్టుకు హాజరైనప్పుడు వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 7న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని రాహుల్ గాంధీని న్యాయమూర్తి కెఎన్ శివకుమార్ ఆ రోజు ఆదేశించారు. గత రెండు విచారణలకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరినందుకు రాహుల్ గాంధీ శుక్రవారం క్షమాపణ తెలియజేశారు. కోర్టు ఆయన క్షమాపణను అంగీకరించి రూ. 75 లక్షల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీతో పాటు సిద్ధరామయ్య, శివకుమార్ కూడా కోర్టుకు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్నాటకలోని అన్ని ప్రధాన స్రవంతి దినపత్రికల్లో నిరుడు మే 5న నిందితులు 'అవినీతి రేటు కార్డు', '40 శాతం కమిషన్ సర్కార్' శీర్షిక కింద జారీ చేసిన ప్రకటనల్లో తప్పుడు, నిర్లక్షపూరిత ఆరోపణలు చేశారని నిరుడు జూన్‌లో దాఖలు చేసిన ఫిర్యాదులో బిజెపి ఆరోపించింది. కెపిసిసి అధ్యక్ష హోదాలో శివకుమార్, శాసనసభలో అప్పటి ప్రతిపక్ష నాయకుని హోదాలో సిద్దరామయ్య ద్వారా కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) ఆ ప్రకటనలు జారీ చేసిందని బిజెపి తన ఫిర్యాదులో ఆరోపించింది. రాహుల్ గాంధీ ఆ 'పరువునష్టం కలిగించే ప్రకటన'ను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో పొందుపరిచారని బిజెపి పేర్కొన్నది. రాహుల్ గాంధీ స్వయంగా కోర్టు ముందు హాజరైన తరువాత బిజెపి 'ఎక్స్' పోస్ట్‌లో వ్యాఖ్యానిస్తూ, 'నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాహుల్ గాంధీ ! నమ్మ బెంగళూరుకు మీకు స్వాగతం. కర్నాటకలోని మా నేతలపై మీరు ఉపయోగించిన, ఇప్పటి వరకు మీరు రుజువు చేయలేకపోయిన తప్పుదారి పట్టించే, పరువునష్టం పూర్వక ప్రకటనలకు సంబంధించి భారతీయ చట్టాల పరిణామాలను అనుభవించేందుకు మీకు స్వాగతం పలుకుతున్నాం' అని పేర్కొన్నది.

# పరుగులు పెడుతున్న బంగారం వెండి ధరలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
యూఎస్‌లో జాబ్ డేటా తర్వాత పేరోల్ డేటా ఫోకస్‌లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. ప్రస్తుతం, ఔన్స్ బంగారం ధర 2,391 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలోనూ కళ్లెం లేని గుర్రంలా బంగారం పరుగులు పెడుతోంది. ఈ రోజు 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (24 కేరెట్లు) ధర 770 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (22 కేరెట్లు) ధర 700 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 570 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు కేవలం 100 తగ్గింది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి రేట్లు ఇలావున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 73,420 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 67,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 55,060 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 96,100 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 73,420 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర 67,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 55,060 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర 96,100 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.




# లోక్‌సభకు ఎన్నికైన ఎంపీల జీతభత్యాలు..

ఢిల్లీ, నేటిధాత్రి: లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయి. మరో రెండు రోజుల్లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమికి 292 సీట్లు రాగా, ఇండియా కూటమికి 232 సీట్లు వచ్చాయి. ఇక కొత్తగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇక వారికి ఢిల్లీలో కేంద్రం అన్ని రకాల సదుపాయాలనూ కల్పిస్తుంది. ప్రతి ఎంపీ నెలకు రూ.లక్ష జీతం, వసతి, ఉచిత విదేశీ ప్రయాణాలు.. సహా ఇతర అలవెన్సులు పొందుతారు. ఈ నేపథ్యంలో ఎంపీల జీతాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ప్రతి ఎంపీ నెలకు రూ.లక్ష జీతం అందుకుంటారు. నియోజకవర్గ అలవెన్సెస్ కింద నెలకు రూ.70 వేలు, ఆఫీస్ ఖర్చుల కింద నెలకు మరో రూ.60 వేలు కూడా ప్రతీ ఎంపీకి చెల్లిస్తారు. ఇందులో స్టేషనరీ, టెలికమ్యూనికేషన్ సిబ్బంది జీతాలు మొదలైనవి ఉంటాయి. ఇవే కాకుండా.. పార్లమెంటరీ సెషన్‌ల సమయంలో ఎంపీలకు రోజుకు రూ.2 వేలు అదనంగా చెల్లిస్తారు.

ఏడాదిలో 34 సార్లు ఎంపీతో పాటు ఆయన భార్యకు ఉచిత విమాన ప్రయాణం కల్పిస్తారు. అధికారిక, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉచిత ఫస్ట్-క్లాస్ రైలు ప్రయాణం కూడా చేయొచ్చు. ఇక రోడ్డు రవాణా అయితే, కిలోమీటరుకు రూ.16 చొప్పున చెల్లిస్తారు.

ఎంపీలకు 5 సంవత్సరాల పదవీకాలంలో అద్దె రహిత వసతి కల్పిస్తుంది కేంద్ర ప్రభుత్వం. సీనియారిటీని బట్టి బంగ్లాలు, ఫ్లాట్లు, హాస్టల్ గదుల్లో ఫ్రీగా ఉండే వెసులుబాటు ఉంటుంది. అధికారిక వసతి వద్దనుకున్న వారు నెలకు రూ.2,00,000 గృహ భత్యాన్ని క్లెయిమ్ చేసుకునే వీలుంటుంది.

ఎంపీలు, వారి కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం కింద ఆరోగ్య సేవలు ఉచితంగా పొందవచ్చు. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు.. ఈ పథకం కింద వచ్చే ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ వైద్య సేవలను ఉచితంగా పొందొచ్చు.

పదవి కోల్పోయిన అనంతరం మాజీ ఎంపీలకు ఒక్కొక్కరికి నెలకు రూ.25 వేల పింఛన్ సైతం వస్తుంది. ప్రతి ఏడాది నెలకు రూ.2,000 ఇంక్రిమెంట్ కూడా పొందుతారు.

మూడు టెలిఫోన్లను ఉపయోగించుకోవచ్చు. వాటిని తనకు ఇష్టమైన చోట ఏర్పాటు చేసుకోవచ్చు.

ఏడాదిలో ఎంపీలకు 1,50,000 టెలిఫోన్ కాల్స్ ఫ్రీ. వారు తమ నివాసాలు, కార్యాలయాల్లో ఉచిత హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్‌లను కూడా పొందుతారు. ఏటా 50,000



యూనిట్ల వం
కు ఉచిత విద్యుత్, 4,000 కిలోలీటర్ల వరకు ఉచిత నీరు అందిస్తారు.



# జనసేనానిని ఆకాశానికెత్తిన మోదీ



ఢిల్లీ, నేటిధాత్రి:
జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రదాని మోదీ ప్రశంసలు కురిపించారు. పవన్ కల్యాణ్ అంటే పవనం కాదు.. ఓ తుఫాన్ అని ఆకాశానికి ఎత్తారు. ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిందని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడితో కలిసి పవన్ కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని మోదీ అన్నారు. పవన్ కల్యాణ్ వల్లే ఏపీలో భారీ విజయం లభించిందని చెప్పారు. ఏపీ విజయం సామాన్యుడి ఆకాంక్షల ప్రతిరూపమని మోదీ అన్నారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాయని.. అంతే త్వరగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు. తమిళనాడులో కూటమికి సీట్లు రాకపోవచ్చు కానీ మున్ముందు ఏం జరగబోతుందో తెలుస్తుందన్నారు.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు
## రైళ్ల రాకపోకలకు అంతరాయం..



ఢిల్లీ, నేటిధాత్రి:
హర్యానాలో బొగ్గు లోడుతో వెళ్తున్న ఓ గూడ్స్ రైలు శుక్రవారం ఉదయం 9.30 గంటలకు పట్టాలు తప్పింది. రైలు ఆగ్రా నుంచి ఢిల్లీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. హర్యానాలోని ఫరీదాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రైలులోని రెండు బోగీలు పట్టాలు తప్పి బోల్తాపడ్డాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. లోకోపైలట్‌లో సురక్షితంగా బయటపడ్డారు. పట్టాలపై రైలు బోగీలు పడటంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే సిబ్బంది ఆ బోగీలను తొలగించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. ఘటనపై రైల్వేశాఖ దర్యాప్తు చేపట్టింది.

# బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో 9 కిలోల బంగారం పట్టివేత




దేస్క్, నేటిధాత్రి:
కర్ణాటక రాజధాని బెంగళూరు ఎయిర్‌పోర్ట్ లో భారీగా బంగారం పట్టుబడింది రెండు వేర్వేరు ఘటనల్లో దాదాపు రూ.6.29 కోట్ల విలువైన 9 కిలోల బంగారాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ర్‌ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ బంగారాన్ని మంగళవారం సీజ్ చేశారు. ముందుగా ఓ సిండికేట్ థాయ్ ఎయిర్‌వేస్ విమానంలో బంగారాన్ని దాచినట్లు డీఆర్‌ఐ అధికారులకు ముందుగా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఆ విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఫలితంగా 6.834 కిలోల బంగారాన్ని గుర్తించారు. విమానంలో వదిలేసిన హ్యాండ్ బ్యాగ్‌లో ఈ బంగారాన్ని గుర్తించారు. బ్యాగ్‌లోని పత్రాల ఆధారంగా ప్రయాణికులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా.. విమానంలో బంగారాన్ని దాచినట్లు వారు అంగీకరించారు. ఈ బంగారం విలువ రూ.4.77 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుంచి వచ్చిన ఎమిరేట్స్ విమానంలో 2.18 కిలోల బంగారాన్ని డీఆర్‌ఐ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విమానం ముందు భాగంలోని లావేటరీలో నిషిద్ధ వస్తువుల్లో ఈ బంగారాన్ని దాచినట్లు గుర్తించారు. ఈ బంగారం విలువ రూ.1.52 కోట్లని అంచనా. ఈ మేరకు నిందితుల్ని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ చేపడుతున్నట్లు డీఆర్‌ఐ అధికారి ఒకరు గురువారం తెలిపారు.

# లోక్‌సభలో చదువురాని ఎంపీలే లేరు
## 80 శాతానికిపైగా గ్రాడ్యుయేట్స్..!

ఢిలీ, నేటొధాత్రి:
ఈ లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఎంపీలంతా విద్యావంతులేనని అసోషియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక స్పష్టం చేసింది. ఈ 18వ లోక్‌సభలో ఒక్క చదువురాని ఎంపీ కూడా లేరని తెలిపింది. ఈ ఎన్నికల కోసం మొత్తం 121 మంది నిరక్ష్యరాస్యులు నామినేషన్‌లు దాఖలు చేయగా.. వారిలో ఒక్కరూ కూడా ఎంపీగా విజయం సాధించలేకపోయారని వెల్లడించింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం.. ఈ లోక్‌సభకు ఎన్నికైన 543 మంది ఎంపీల్లో అత్యధిక మంది ఉన్నత విద్యావంతులే ఉన్నారు. కేవలం ఒక్క ఎంపీ మినహా మిగిలిన అందరూ సంబంధిత ధృవపత్రాలను కలిగి ఉన్నారు. ఆ ఒక్క ఎంపీ దగ్గర మాత్రమే విద్యాసంబంధ ధృవపత్రాలు లేవు. మొత్తం 105 మంది ఎంపీలు, అంటే సుమారుగా 19 శాతం ఎంపీలు 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించి ఉన్నారు. వారిలో కేవలం ఆరుగురు ఎంపీలు మాత్రమే 10వ తరగతి లోపు విద్యను అభ్యసించారు. మరో 34 మంది 10వ తరగతి పాసయ్యారు. ఇంకో 65 మంది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులయ్యారు. 98 గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్స్ ఉన్నారు. సుమారు మూడు శాతం మంది డిప్లొమా చేశారు. 147 మంది గ్రాడ్యుయేషన్, మరో 147 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అదేవిధంగా మొత్తం ఎంపీల్లో 5 శాతం మంది డాక్టరేట్ సాధించిన వాళ్లు ఉన్నారు. ఇక పార్టీల వారీగా చూస్తే.. బీజేపీకి చెందిన 240 మంది ఎంపీల్లో 64 మంది గ్రాడ్యుయేట్‌లు, 49 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 99 మంది ఎంపీల్లో 24 మంది గ్రాడ్యుయేషన్, 27 మంది పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

# క్షమాపణలు కోరిన బ్రిటన్ ప్రధాని



లండన్, నేటిధాత్రి:
బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ క్షమాపణలు కోరారు. డీ డే సంబరాల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయినందుకు సారీ చెప్పారు. తప్పు జరిగినట్లు ఆయన అంగీకరించారు. ఫ్రాన్స్‌లోని నార్మాండీలో జరుగుతున్న డీ డే సెలబ్రేషన్‌లో పాల్గొనేందుకు వెళ్లిన రిషి సునాక్.. అకస్మాత్తుగా ఆ కార్యక్రమంలో పాల్గొనకుండానే మళ్లీ స్వదేశానికి పయనం అయ్యారు. అయితే ఓ టీవీకి ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రిషి సునాక్ క్షమాపణలు కోరారు. ప్రతి ఇంటి నుంచి సుమారు రెండు వేల పౌండ్ల పన్ను వసూల్ చేయనున్నట్లు ఇటీవల రిషి సునాక్ పేర్కొన్న నేపథ్యంలో విపక్షాల నుంచి ఆయన తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొంటున్నారు. అయితే తాను ఆ అంశంపై అబద్ధం చెప్పలేదంటున్నారు. బ్రిటన్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

# బర్డ్ ఫ్లూతో తొలి మరణం

- హెచ్5ఎన్2 వైరస్‌తో మెక్సికో దేశస్థుడి మృతి
- హెచ్5ఎన్2 వైరస్ వల్లేనని
- డబ్ల్యూహెచ్‌వో నిర్ధారణ

మెక్సికో సిటీ, నేటిధాత్రి:
మనుషుల్లో ముందెన్నడూ కనిపించని హెచ్5ఎన్2 బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల ఓ మెక్సికో దేశస్థుడు మరణించాడని బుధవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రకటించింది. ఏప్రిల్ 24న అతడు దవాఖానలో అనారోగ్యంతో చనిపోయాడని.. ఆ వ్యక్తికి ఆ వైరస్ ఎలా సోకిందో తెలియదని వెల్లడించలేదు. ఒక పౌల్ట్రీ ద్వారా అది వ్యాపించి ఉండొచ్చని తెలిపింది. మనిషి ద్వారా వ్యాపించడం వల్లే సదరు వ్యక్తి మరణించాడనడానికి ఆధారాలు లేవని మెక్సికో వైద్యశాఖ పేర్కొంది. మనుషుల్లో ఈ వైరస్ వ్యాప్తి జరగకుండా శాస్త్రవేత్తలు అప్రమత్తమయ్యారు. మెక్సికోలో మార్చిలోనే బర్డ్ ఫ్లూ కేసులను గుర్తించారు.




# రష్యా నదిలో మునిగి నలుగురు భారత వైద్య విద్యార్థులు మృతి



మాస్కో, నేటిధాత్రి:
రష్యాలో నలుగురు భారతీయ వైద్య విద్యార్థులు నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ సమీపంలో ఉన్న నదిలో వాళ్లు మునిగిపోయారు. ఆ విద్యార్థుల మృతదేహాలను భారత్‌కు పంపేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఇండియన్ ఎంబసీ పేర్కొన్నది. నోవోగరోడ్ సిటీలో ఉన్న స్టేట్ యూనివర్సిటీలో ఆ విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. 18 నుంచి 20 ఏళ్ల మధ్య ఉన్న ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ప్రాణాలు కోల్పోయారు. ఓ అమ్మాయి నది నీటిలో కొట్టుకుపోతున్న సమయంలో.. ఆమెను రక్షించేందుకు మిగితా ముగ్గురు నదిలోకి దిగారు. అయితే వాళ్లు కూడా ఆ నది నీటిలో మునిగిపోయారు. వాళ్లతో ఉన్న మరో ఓ విద్యార్థి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. బంధువులకు మృతదేహాలను పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రాణాలతో బయటపడ్డ ఓ విద్యార్థికి చికిత్స అందిస్తున్నట్లు మాస్కోలోని భారతీయ ఎంబసీ పేర్కొన్నది. బాధిత బంధువులకు సమాచారాన్ని చేరవేసినట్లు అధికారులు తెలిపారు.




# సెప్టెంబర్‌లో 'దులీప్ ట్రోఫీ'

భారత క్రికెట్ బోర్డు శుక్రవారం దేశవాళీ క్రికెట్ 2024-25 షెడ్యూల్ విడుదల చేసింది. ఎర్ర బంతితో నిర్వహించే దులీప్ ట్రోఫీ తో సీజన్ ఆరంభం కానుంది. అనంతపూర్ వేదికగా సెప్టెంబర్ 57 తొలి మ్యాచ్ జరుగనుంది. ఈ టోర్నమెంట్‌లో పురుషుల సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన నాలుగు జట్లు పాల్గొననున్నాయి. అనంతరం వరుసగా ఇరానీ కప్ రంజీ ట్రోఫీలు నిర్వహించనున్నారు. అయితే.. ఈసారి రెండు విడతలుగా రంజీ పోటీలు జరిపేందుకు బీసీసీఐ నిర్ణయించింది. రెడ్ బాల్ క్రికెట్ టోర్నీలు పూర్తవ్వగానే వైట్ బాల్ క్రికెట్ మ్యాచ్‌లు షురూ అవుతాయి. తొలుత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ.. ఆ వెంటనే విజయ్ హజారే ట్రోఫీ ఉంటుంది. ఈ రెండు టోర్నీలు ముగిశాక రంజీ ట్రోఫీ రెండో విడత మ్యాచ్‌లు జరుగుతాయి.

**టాస్ లేకుండానే..**

మ్యాచ్ ఏదైనా సరే టాస్ వేయడం పరిపాటి. కానీ, ఈసారి సీకే నాయుడు ట్రోఫీ సరికొత్త ఒరవడికి నాంది పలుకనుంది. ఈ టోర్నీలో ఇకపై టాస్ వేయకుండానే మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. అదెలాగంటే.. టాస్ బదులు పర్యాటక జట్టుకు బ్యాటింగ్, బౌలింగ్ ఎంచుకొనే అవకాశమిస్తారు. దాంతో, ఈ ఏడాది సీకే నాయుడు ట్రోఫీ సరికొత్తగా ఉండనుంది.



# వీరుడి వీడ్కోలు..
# భారత్‌కు ఆఖరి మ్యాచ్ ఆడేసిన దిగ్గజం

### 19 ఏండ్ల ఫుట్‌బాల్ కెరీర్‌కు ఛెత్రి గుడ్‌బై
### కువైట్‌తో వరల్డ్‌కప్ అర్హత పోరు డ్రా

మ్యాచ్ చూసేందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. నా గుండెలోతుల్లో నుంచి మాట్లాడుతున్నాను. ఇన్నాళ్లు నన్ను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు. సునీల్ ఛెత్రి

కోల్‌కతా: సుదీర్ఘ భారత ఫుట్‌బాల్ చరిత్రలో ఒక అధ్యాయం ముగిసింది. కండ్లు చెదిరే ఆటతీరుతో కోట్లాది అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న దిగ్గజ ఫుట్‌బాలర్ సునీల్ ఛెత్రి ఆటకు వీడ్కోలు పలికాడు. తన 19 ఏండ్ల ఫుట్‌బాల్ కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెడుతూ చెమర్చిన కండ్లతో మైదానాన్ని వీడాడు. గురువారం చారిత్రక సాల్ట్‌లేక్ స్టేడియం వేదికగా కువైట్‌తో జరిగిన వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో సునీల్ బరిలోకి దిగాడు. విజయంతో తన అసమాన కెరీర్‌కు అద్భుతమైన ముగింపు పలుకుతాడనుకున్న ఛెత్రికి.. కువైట్‌తో పోరు 0-0తో డ్రా కావడం ఒకింత నిరాశ కల్గించింది. తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన మ్యాచ్‌లో బ్లూ టైగర్స్ అవకాశాలను అందిపుచ్చుకోలేకపోయారు. మ్యాచ్ జరుగుతున్న సేపు స్టేడియంలో ఉన్న 68,000 మంది ప్రేక్షకులు సునీల్..సునీల్..వందేమాతరం అంటూ దిక్కులు పిక్కటిల్లేలా స్లోగన్‌లు చేశారు. గత పోరులో కువైట్‌పై 1-0తో విజయం సాధించిన టీమ్‌ఇండియా..అదే ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయింది. 2005లో పాకిస్థాన్‌పై సునీల్ ఛెత్రి అరంగేట్రం మ్యాచ్ 1-1 డ్రా కాగా, ఆఖరి పోరు అదే విధంగా ముగియడం విశేషం.



# ఏకకాలంలో మూడు లీగ్స్..
# కొత్త ఏడాదంతా క్రికెట్టే..!

20 : ఐపీఎల్‌తో పాటు ఇతర ఫ్రాంచైజీ క్రికెట్ టోర్నీల పుణ్యమా అని పొట్టి ఫార్మాట్‌కు పిచ్చ క్రేజ్ వచ్చేసింది. ఏడాదంతా ఏదో ఒక లీగ్ జరుగుతూనే ఉంది. కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ సందడిని షురూ చేసేందుకు దక్షిణాఫ్రికా టీ20(%ూూ%20) లీగ్ సిద్ధమైంది. అవును.. ఈ లీగ్ మూడో సీజన్ జనవరి 9న మొదలవ్వనుంది. ఫిబ్రవరి 8వ తేదీన ఫైనల్ ఫైట్‌తో మూడో సీజన్ ముగియనుంది. ఈ విషయాన్ని శుక్రవారం సౌతాఫ్రికా లీగ్ వెల్లడించింది. 'రెండు సీజన్లు విజయవంతం కావడంతో దక్షిణాఫ్రికా లీగ్ మూడో సీజన్‌కు ప్లాన్ చేస్తున్నాం. కిక్కిరిసిన స్టేడియాల్లో లేదంటే టీవీల్లో.. ప్రపంచ క్రికెట్‌లోని స్టార్ ఆటగాళ్ల ప్రదర్శనను ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేసేందుకు ఇదొక మంచి చాన్స్' అని దక్షిణాఫ్రికా లీగ్ కమిషనర్ గ్రేమ్ స్మిత్ తెలిపాడు. అంతేకాదు త్వరలోనే మూడో సీజన్ వేలం తేదీలు, ఆక్షన్‌లో పాల్గొనే ఆటగాళ్ల పేర్లను ప్రకటిస్తామని స్మిత్ చెప్పుకొచ్చాడు. అయితే.. 2025 జనవరిలోనే ఇంటర్నేషనల్ లీగ్20, బిగ్‌బాష్ లీగ్ కూడా జరుగనున్నాయి. దాంతో, ఈసారి మూడు టీ20 లీగ్స్ మ్యాచ్‌లు ఏకకాలంలో అభిమానులను అలరించనున్నాయి.

### కొత్త చాంపియన్‌ను చూస్తామా..?

దక్షిణాఫ్రికా 20 తొలి సీజన్ నుంచి ఆరు జట్లు పోటీపడుతున్నాయి. ప్రిటోరియా క్యాపిటల్స్, దర్బన్ సూపర్ జెయింట్స్, జొబర్గ్ సూపర్ కింగ్స్, పార్ల్ రాయల్స్, సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్(%ూబఅతీఱంవతీం జుఘర్‌వతీఅ ఖుజూవ%), ఎంఐ కేప్‌టౌన్ జట్లు మూడో సీజన్ కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాయి. కానీ, ఈ టోర్నీలో రెండు సీజన్లలో సన్‌రైజర్స్ జట్టే విజేతగా నిలిచింది. డిఫెండింగ్ చాంపియన్ హెూదాలో 2024 ఎడిషన్ ఆడిన సన్‌రైజర్స్.. ఎడెన్ మర్క్‌రమ్ సారథ్యంలో రెండోసారి ట్రోఫీని ఎగరేసుకుపోయింది. దర్బన్ సూపర్ జెయింట్స్(%ఖఅతీఝఅ ూఅజూవతీ +ఱఅతం%)ను ఫైనల్లో చిత్తుగా ఓడించింది. ఏకపక్షంగా సాగిన టైటిల్ పోరులో 89 పరుగుల తేడాతో గెలుపొందింది.






# ముంబైలో పుట్టి.. అమెరికాకు ఆడుతూ
# పాకిస్థాన్‌కు షాకిచ్చాడు

డల్లాస్: టీ20 వరల్డ్‌కప్‌లో గురువారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అమెరికా జట్టు అద్భుత విక్టరీ కొట్టింది. సూపర్ ఓవర్ వరకు వెళ్లిన ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు అనూహ్యమైన షాక్ తగిలింది. సూపర్ ఓవర్‌లో అమెరికా బౌలర్ సౌరభ్ నేత్రావల్కర్ వేసిన బౌలింగ్ పాకిస్థాన్‌ను ఇరకాటంలో పడేసింది. సూపర్ ఓవర్‌లో 19 రన్స్ అవసరం కాగా, నేత్రావల్కర్ తన బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లను అడ్డుకున్నారు. కేవలం 13 రన్స్ మాత్రమే ఇచ్చాడతను. చాలా కూల్‌గా.. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. నేత్రావల్కర్ ఒకప్పుడు ఇండియన్ జెర్సీలో ఆడాడు. 1991, అక్టోబర్ 16వ తేదీన ముంబైలో పుట్టిన అతను 2010 అండర్-19 వరల్డ్‌కప్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించాడు. కానీ ఆ తర్వాత ఇండియాలో అతను తన ట్యాలెంట్‌తో మరింత ముందుకు వెళ్లలేకపోయాడు. లెఫ్ట్ ఆర్మ్ బౌలింగ్ వేసే అతను .. ఎటువంటి పిచ్‌పైనా అయినా పేస్, బౌన్స్‌ను రాబట్టగలడు. అండర్-19 క్రికెటర్ అయిన నేత్రావల్కర్.. 2015లో అమెరికాకు వెళ్లాడు. 9 ఏళ్లుగా అక్కడే స్థిరపడ్డాడు. అమెరికాలో క్రికెట్ కెరీర్‌ను స్టార్ట్ చేశాడు. గతంలో అతను ముంబై రంజీ జట్టు తరపున ఆడాడు కూడా. కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్గత్, సందీప్ శర్మతోనూ కలిసి ఆడాడు. కేవలం క్రికెటర్ మాత్రమే కాదు, నేత్రావల్కర్ మంచి ఇంజినీర్ కూడా. స్పోర్ట్స్‌తో పాటు ప్రొఫెషన్‌ను అతను బ్యాలెన్స్ చేస్తూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నాడు. ఒరాకిల్ సంస్థలో సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా చేస్తున్నాడు. ఆ సంస్థకు కోడింగ్ చేస్తూ .. తనలో ఉన్న క్రికెట్ పట్ల ఇష్టాన్ని కూడా కొనసాగిస్తున్నాడు. అయితే టీ20 వరల్డ్‌కప్‌లో కీలక దశలో అతను రాణించిన తీరు అందర్నీ అట్రాక్ట్ చేసింది. 2010లో అండర్19 జట్టుకు ఆడినప్పుడు వరల్డ్‌కప్ టోర్నీలో యువ బాబర్ నేతృత్వంలోని పాక్ జట్టు చేతిలో ఇండియా ఓడిపోయింది. అప్పుడు ఇండియాకు ఆడిన నేత్రావల్కర్ ఇప్పుడు 14 ఏళ్ల తర్వాత పాక్‌ను ఓడించడంలో కీలక పాత్ర పోషించాడు. అమెరికా క్రికెట్ జట్టులో ఇప్పుడు అతను కీలక సభ్యుడు అయ్యాడు.

# లక్ష్యసేన్‌కు షాక్..

ఇండోనేషియా ఓపెన్‌లో పతకంపై ఆశలు రేపిన భారత యువకెరటం లక్ష్యసేన్ పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిన అతడు అనూహ్యంగా ఇంటి దారి పట్టాడు. సెమీస్ బెర్తు కోసం శుక్రవారం హెూరాహెూరీగా సాగిన మ్యాచ్‌లో.. డెన్మార్క్ ఆటగాడు అండర్స్ ఆంటోన్సెన్‌కు 14వ ర్యాంకర్ లక్ష్యసేన్ గట్టి పోటీ ఇచ్చాడు. అయితే.. కీలక సమయంలో పాయింట్లు గెలవలేక లక్ష్యసేన్ 22-24, 18-21తో మ్యాచ్ చేజార్చుకున్నాడు. ఈ విజయంతో భారత స్టార్‌పై అండర్స్ తన రికార్డును 3-2 మెరుగుపర్చుకున్నాడు. తొలి సెట్‌లో లక్ష్యసేన్, అండర్స్‌లు పోటాపోటీగా ఆడారు. ఒకదశలో డెన్మార్క్ స్టార్ 4-0తో ఆధిక్యంలోకి వెళ్లినా.. ఆ తర్వాత లక్ష్యసేన్ తన రాకెట్ పవర్ చూపిస్తూ 5-5తో స్కోర్ సమం చేశాడు. అంతేకాదు 15-11తో ప్రత్యర్థిపై పైచేయి సాధించాడు. కానీ, ఒత్తిడిని తట్టుకోలేక రెండు పాయింట్లతో తొలి సెట్ కోల్పోయాడు. ఇక రెండో రౌండ్‌లో ఇద్దరూ నువ్వానేటా అన్నట్టు తలపడినా చివరకు అండర్స్ మూడు పాయింట్లతో లక్ష్యసేన్ సెమీఫైనల్ ఆశలపై నీళ్లు చల్లాడు. తర్వాత రౌండ్‌లో అండర్స్ 8వ సీడ్ కున్లవుత్ వితిదిసర్న్‌తో అమీతుమీ తేల్చుకోనున్నాడు.



# స్వియాటెక్ పలోని

- ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు అమీతుమీ
- సెమీస్‌లో ఓడిన గాఫ్, ఆంద్రీవా

పారిస్: ఎర్రమట్టికోర్టు మహారాణి ఇగా స్వియాటెక్ (పోలండ్) ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. గురువారం ఫిలిప్పి చాట్రియర్ వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్స్‌లో టాప్ సీడ్ స్వియాటెక్ 6-2, 6-4తో కోకో గాఫ్ (అమెరికా)ను వరుస సెట్లలో ఓడించి ఫ్రెంచ్ ఓపెన్‌లో నాలుగోసారి ఫైనల్స్‌కు అర్హత సాధించింది. గత ఐదేండ్లలో స్వియాటెక్‌కు ఇది నాలుగో ఫైనల్ కావడం గమనార్హం. రెండో సెమీస్‌లో ఇటలీ యువ సంచలనం జాస్మిన్ పలోని 6-3, 6-1తో అన్‌సీడెడ్ రష్యా అమ్మాయి మిర్రా ఆంద్రీవాను చిత్తుచేసి స్వియాటెక్‌తో అమీతుమీకి సిద్ధమైంది. ఈ ఇద్దరి మధ్య శనివారం ఫైనల్ పోరు జరుగనుంది. ఇక పురుషుల డబుల్స్ సెమీస్‌లో భారత ఆటగాడు రోహన్ బోపన్న-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ 5-7, 6-2, 2-6తో సిమోన్ బొలెల్లి-వవస్సూరి (ఇటలీ) చేతిలో ఓడి నిష్క్రమించింది.









# మూడు రోజుల్లో 'కల్కి' ట్రైలర్




టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లలో 'కల్కి 2898 ఒకటి. పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. దీపికా పదుకొనే, దిశా పటానీ కథానాయికలుగా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రభాస్ అభిమానులు ట్రైలర్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 10న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనితో పాటు గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేయనున్నట్లు సమాచారం. అయితే ట్రైలర్ మరో మూడు రోజుల్లో విడుదల కానుందని తాజాగా మరో అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలో బాలీవుడ్ మెగాస్టార్ అమితా బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. అశ్వద్ధామాగా ఆయన కనిపించబోతున్నారు. ఇప్పటికే అభితాబ్ లుక్‌ని పరిచయం చేస్తూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా ట్రైలర్‌ను ఇంకా మూడు రోజులే ఉంటూ అమితాబ్ బచ్చన్ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అశ్వత్థామ పాత్రలో అమితాబ్ బచ్చన్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాడు. ఈ పోస్టర్‌లో అమితాబ్ బచ్చన్ ఒక చేతిలో ఆయుధం, మరో చేతి పెద్ద కర్ర పట్టుకుని కనిపించారు.

# లవ్ అండ్ రిలేషన్‌షిప్ కేరాఫ్ లవ్ మౌళి..

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని నటుడు నవదీప్ ఓ వైపు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూనే.. మరోవైపు లీడ్ హీరోగా తనను తాను నిరూపించే ప్రయత్నంలో బిజీగా ఉన్నాడు. గతేడాది న్యూసెన్స్ వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఆహాలో ప్రీమియర్ అయిన ఈ ప్రాజెక్ట్‌కు మంచి స్పందన వచ్చింది. కాగా నయా అవతార్ నవదీప్ 2.గా కనిపించబోతున్న చిత్రం లవ్ మౌళి అవనీంద్ర దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి సి స్పేస్ తెరకెక్కించింది.

**తారాగణం :**

**నవదీప్, పంఖురి గిద్వానీ, భావన సాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదితరులు**

**బ్యానర్: నైరా క్రియోషన్స్ అండ్ శ్రీకర స్టూడియోస్, సి స్పేస్**

**రచన –దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ : అవనీంద్ర**

**మ్యూజిక్ డైరెక్టర్ : గోవింద్ వసంత**

**పాటల రచన : అనంత శ్రీరామ్**

**కథ:** మౌళి (నవదీప్) చిన్నప్పుడే అమ్మానాన్నలు విడిపోతారు. తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిపోవడంతో మౌళిని తాతయ్యే పెంచి పద్ద చేస్తాడు. మౌళి 14 ఏళ్ళ వయసున్నపుడు తాతయ్య కూడా చనిపోతాడు. ఇక మౌళికి మంచి చెడు నేర్పేవారెవరూ లేకపోవడంతో తనకు ఇష్టమొచ్చినట్టు పెరుగుతాడు. సమాజంతో పనిలేకుండా తన లోకంలో తను ఉంటాడు. అయితే మౌళిలో ఒక టాలెంట్ ఉంటుంది. అతను ఒక గొప్ప పెయింట్ ఆర్టిస్ట్. మేఘాలయలో స్వంత రిసార్ట్ ఉంటూ తనకు తీరిక దొరికినపుడు పెయింట్స్ వేస్తూ ఉంటాడు. మౌళికి ఒక మేనేజర్ కూడా ఉంటుంది. అమె పేరు హారిక. ఆమెనే మౌళి వేసిన పెయింట్స్ అమ్మిపెడుతూ ఉంటుంది. ఇలా కాల గడుస్తూ ఉండగా ఓ రోజు మౌళి అడవుల్లోకి వళ్తాడు. అక్కడ అతనికి ఓ అఘోరా కనిపిస్తాడు. అతను ప్రేమ గురించి టాపిక్ తీస్తాడు. అప్పుడు మౌళి ప్రేమ గురించి నెగిటివ్‌గా మాట్లాడతాడు. దీంతో అఘోర ఓ పెయింట్ బ్రష్ ని సృష్టించి మౌళి దగ్గర పెట్టి వెళ్ళిపోతాడు.

ఇదిలాఉండగా మౌళి వేసిన ఓ పెయింట్ మౌళి మాజీ గర్ల్ ఫ్రెండ్ కొనుక్కుంటుంది. మౌళికి హారికతో(భావన సాగి) గొడవ అవుతుంది. అసలు నీకేం తెలీదు, నీకెలాంటి అమ్మాయి కావాలో కూడా తెలీదు అని తిట్టి వెళ్ళిపోతుంది హారిక. ఆ కోపంలో అఘోరా ఇచ్చిన పెయింట్ బ్రష్‌తో తనకు కావాల్సిన అమ్మాయి లక్షణా ప్రతిబింబించేలా చిత్ర(పంఖురి గిద్వాని) అనే పేరుతో ఓ అమ్మాయి బొమ్మ పెయింట్ వేస్తాడు. ఇక్కడే మౌళి షాకయ్యే సంఘటన జరుగుతుంది. ఆ పెయింట్ లోంచి నిజంగానే చిత్ర బయటకు వస్తుంది. చిత్రతో కూడా గొడవ అయి మళ్ళీ తనకు కావాల్సిన అమ్మాయి లక్షణాలు ఇవి కాదు అని ఇంకో పెయింట్ వేస్తాడు. చిత్ర మళ్ళీ మౌళి కోరుకున్న క్యారెక్టర్ తో పెయింట్ లోంచి వస్తుంది. ఇలా మౌళి ఎన్ని సార్లు పెయింట్ వేసాడు? చిత్ర ఎన్ని క్యారెక్టర్స్ తో బయటకు వచ్చింది? అసలు మౌళి ప్రేమ అంటే ఏమిటీ అని తెలుసుకుంటాడా? మౌళి మాజీ గర్ల్ ఫ్రెండ్ ఎవరు? ఇద్దరి మధ్య గొడవ ఎందుకు? చివరికి మౌళికి గర్ల్ ఫ్రెండ్ దొరికిందా తెలియాలంటే తెరపై చూడాల్సిందే.

## 2.గా నవదీప్ నయా అవతార్..

తన లైఫ్ లో జరిగిన ప్రేమకథలు, స్వీయ అనుభవాల ఆధారంగా రాసుకున ఈ సినిమా కథలో నవదీప్‌ను సరికొత్తగా ప్రజెంట్ చేయడంలో డైరెక్టర్ సక్సెస్ అయ్యాడని అంటున్నారు సినీ జనాలు.



ప్రత్యేకమైన టేకింగ్ స్టైల్‌తో నిజాయితీగా తెరకెక్కించిన మనస్సును హత్తుకునే సినిమా అని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సెలబ్రిటీ ప్రీమియర్ షోలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నవదీప్ గుబురు గడ్డం, లాంగ్ హెయిర్ లుక్‌లో స్టన్నింగ్ పర్‌ఫార్మెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడని ట్రేడ్ సర్కిల్ టాక్. లవ్, రిలేషన్‌షిప్ నేపథ్యంలో సాగే లవ్‌మౌళి సిల్వర్ స్క్రీన్‌పై థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ అందించడం ఖాయమని మూవీ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. ఇక ఆల్ టైమ్ ఎవర్‌గ్రీన్ మణిరత్నం క్లాసికల్ చిత్రం రోజా తర్వాత మళ్లీ అలాంటి విజువల్ ట్రీట్ అందించిన సినిమా లవ్ మౌళి.. ఇందులో నవదీప్ విశ్వరూపం చూస్తారని చెబుతున్నారు నెటిజన్లు. లవ్ మౌళి ప్రేమించిన వాళ్లు.. ప్రేమించుకుంటున్న వాళ్లు , ప్రేమిచాలనుకే వాళ్లు, ప్రేమలో రొమాన్స్ కోరుకునే వాళ్ళు , ప్రేమలో మునిగిన వాళ్లు ఈ సినిమాను చూసేయచ్చు.. ఈ వీకెండ్ బెస్ట్ రొమాంటిక్ ఫిల్మ్ లవ్ మౌళి అంటున్నారు. మరి నవదీప్ తాజా సినిమా ఎలాంటి వసూళ్లు రాబట్టబోతుందో చూడాలి.

# 'ది బర్త్‌డే బాయ్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్



ఇటీవల రొటిన్ కథలకు కాలం చెల్లింది. అందుకే ఇప్పుడు కొత్త వాళ్లు కొత్త కంటెంట్‌తో వైవిధ్యమైన అప్రోచ్‌తో సినిమాలు తీస్తూ కంటెంట్ ఈజ్ కింగ్ అని నిరూపిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్‌టైనర్ రాబోతుంది. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ది బర్త్‌డే బాయ్' బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్.. ఇద్దరూ ఫ్రెండ్స్ మాట్లాడుకుంటున్న ఫన్నీ సంభాషణతో ఈ టైటిల్ గ్లింప్స్ ప్రారంభమై చిత్రంలో పాత్రలను పరిచయం చేస్తూ ఓపెన్ అవుతుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం. కంటెంట్‌తో పాటు మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం వుండబోతుంది. ఒక మంచి క్వాలిటీ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించడానికి ప్రయత్నించాం. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల, ప్రమోదిని, వాకా మని, రాజా అశోక్, వెంకటేష్, సాయి అరుణ్, రాహుల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఐ.భరత్, డీఓపీ : సంకీర్త్ రాహుల్, సంగీతం: ప్రశాంత్ శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఆర్ వంశీ.జి, ఎడిటర్: నరేష్ ఆడుపా, సింక్ సౌండ్ డిజైన్: సాయి మణిధర్ రెడ్డి, సౌండ్ మిక్సింగ్: అరవింద్ మీనన్, మేకప్ చీఫ్: వెంకట్ రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్: ఫస్ట్ షో, పీఆర్ ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు.

# తెలుగులో రీఎంట్రీకి రెడీ అవుతున్న అల్లరి పిల్ల హాసిని

2012లో 'నాఇష్టం' సినిమా తర్వాత నితేష్ దేశ్‌ముఖ్‌ని పెళ్లాడేసి, సినిమాలకు ఫుల్‌స్టాప్ పెట్టేసింది జెనీలియా. ఇద్దరు పిల్లలకు తల్లి అయినా కూడా జెనీలియాలోని ఆ అల్లరి హాసిని మాత్రం ఇంకా అలాగే ఉందని తన భర్తతో కలిసి ఆమె చేసే ఇన్‌స్టా రీల్స్ చెప్పకనే చెబుతుంటాయి. నితేష్, జెన్నీ కలిసి చేసే రీల్స్‌ని ఇష్టపడేవాళ్లు లక్షల్లో ఉంటారు. రీసెంట్‌గా భర్తతో కలిసి సొంతంగా చిత్ర నిర్మాణం కూడా మొదలుపెట్టిన జెనీలియా.. తన భర్త రితేష్‌తో కలిసి మరాఠీలో 'వేద్' అనే సినిమాలో నటించింది. తెలుగులో వచ్చిన 'మజిలీ'.. ఈ 'వేద్'కు మాతృక కావడం విశేషం. 'మజిలీ'లో సమంత పాత్రను 'వేద్'లో జెనీలియా చేసి, మరాఠీ ప్రేక్షకుల కితాబులందుకుంది. ఇక అసలు విషయానికొస్తే, మంచి పాత్ర దొరికితే తెలుగులోనూ నటించడానికి రెడీ అని స్టేట్‌మెంట్ ఇచ్చేసింది జెనీలియా. అయితే.. తను తెలుగులో హీరోయిన్‌గా చేస్తుందా? లేక ప్రత్యేక పాత్రలు చేస్తుందా? అనేది తెలియాల్సివుంది. నిజానికి జెనీలియా కంటే సీనియర్లయిన త్రిష, నయనతార నేటికీ హీరోయిన్లుగా చలామణీ అవుతున్నారు. వీరిలో నయన్ కూడా ఇద్దరు పిల్లల తల్లే. అలాంటప్పుడు ఇప్పటికీ అందంగానే ఉన్నా జెనీలియా హీరోయిన్‌గా ఎందుకు చేయకూడదని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు. చూద్దాం.. 'హాసిని' తెలుగు ఎంట్రీ ఎలా ఉంటుందో..



# శర్వానంద్ టీం క్రేజీ న్యూస్ 37 షూట్



37 టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ హీరో నటించిన మనమే చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ చిత్రం శర్వానంద్ 35గా విడుదలైంది. కాగా శర్వానంద్ నటిస్తున్న మరో ప్రాజెక్టు 37. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి. అద్భుతమైన ఫన్ రైడ్.. అంటూ ఇప్పటికే ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ లుక్ షేర్ చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీ షూటింగ్ గురువారం హైదరాబాద్‌లో మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. యాక్షన్ అంటూ శర్వానంద్ టీం లొకేషన్ నుంచి షేర్ చేసిన స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.



మొత్తానికి వరుసగా అప్‌డేట్స్ ఇస్తూ మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ దీంతోపాటు నటిస్తోన్న 36 కూడా ఘనంగా ప్రారంభమైంది. 36 లాంఛింగ్ స్టిల్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో నటిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.

# ఎట్టకేలకు ముగించనున్న గేమ్‌చేంజర్

రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్' సినిమా షూటింగ్ మొదలై అప్పుడే రెండేళ్లు దాటింది. సజావుగా సాగాల్సిన ఈ సినిమా షూటింగ్‌కు 'ఇండియన్ ఫ్రాంచైజీ' రూపంలో అనుకోని అంతరాయాలు ఎదురయ్యాయి. ఈ ఒడిదుడుకుల ప్రయాణాన్ని ఎట్టకేలకు ముగించనున్నాడు 'గేమ్ చేంజర్'. మరో పదిరోజుల్లో రామ్‌చరణ్.. తన వెర్షన్‌కు సంబంధించిన షూటింగ్ అంతా పూర్తి చేయనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ రెండు పాత్రల్లోనూ రామ్‌చరణ్ యువకుడిగానే కనిపించనుండటం విశేషం. తండ్రి పాత్ర 70ల్లో సాగితే, కొడుకు పాత్ర సమకాలీనంగా సాగుతుందని తెలుస్తున్నది. తండ్రికి జోడీగా అంజలి, కొడుకుకి జోడీగా కైరా అద్వానీ నటిస్తున్న విషయం తెలిసిందే. సమకాలీన రాజకీయాలకు అద్దం పడుతూ, సమాజంలోని సమస్యలను ఎత్తిచూపుతూ శంకర్ మార్క్ చిత్రంగా ఈ సినిమా ఉండబోతున్నదని తెలుస్తున్నది. ఈ ఏడాది చివర్లో ఈసినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



# ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ పక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆస్పత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మోదీ నాయకత్వానికి జనసేన మద్దతు

➤దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అంటూ పవన్ కితాబు

➤పవన్ తుఫాన్ అంటూ మోదీ ప్రశంసలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోదీకి తమ పూర్తి మద్దతును పవన్ తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ మద్దతిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. విజనరీ నాయకుల బాటలో పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.
'జనసేన తరఫున మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. మోదీ ప్రధానిగా ఉన్నంత వరకు ఏ దేశానికీ భారత్ తలొగ్గదు. మీ నేతృత్వంలో పనిచేయడాన్ని గర్వంగా భావిస్తున్నాం' అని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ కాదు తుపాను అని ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాది రాష్ట్రాల గురించి ప్రస్తావించిన సందర్భంగా ఏపీ నేతలను కొనియాడారు. పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. కూటమి లోక్‌సభా పక్షనేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. భాగస్వామ్య పార్టీలు దీనికి మద్దతు పలుకుతూ మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఏపీలో దక్కిన విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయం సాధించామన్న ఆయన..ఆ సమావేశంలోనే ఉన్న పవన్‌ను అభినందించారు.

# ఎన్‌డిఏ పక్షనేతగా మోడీ ఏకగ్రీవం



▶▶రాజ్‌నాథ్ ప్రతిపాదనకు అమిత్ షా మద్దతు

▶▶మద్దతు తెలిపిన ఎన్‌డిఏ నేతలు బాబు, నితీశ్ తదితరులు

▶▶మోడీ విజినరీ నేత అంటూ చంద్రబాబు పొగడ్తలు

▶▶దేశానికి సరైన సమయంలో దొరికి సరైన నేత అంటూ కితాబు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నికయ్యాడు.పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్లమెంటరీ పక్ష సమావేశంలో ఎన్డీయే కూటమి ఈ మేరకు మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్డీయే పక్ష నేతగా మోడీ పేరును రాజనాథ్ సింగ్ ప్రతిపాదించగా అమిత్ షా, గడ్కరీ, కుమారస్వామి, చంద్రబాబు,నితీశ్ కుమార్ తదితర ఎన్డీఏ నేతలు బలపరిచారు. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ ప్రతిపాదనకు నూతన ఎంపీలు అందరూ ఆమోదం తెలిపారు. దీంతో మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగుమమైంది. ఈ ప్రతిపాదనను ఎన్‌డిఏ నేతలు రాష్ట్రపతి ముర్మకు అందచేస్తారు. ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మోడీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీ అంతర్జాతీయంగా దేశానికి ప్రతిష్ట తీసుకొచ్చారని అన్నారు చంద్రబాబు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోడీ నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. మోడీ నేతృత్వంలో భారత్ అగ్రదేశంగా ఎదుగుతుందని అన్నారు. ఏం సాధించాలన్న విజన్ కావాలని, మోడీ విజన్ ఉన్న నాయకుడని అన్నారు. భారత్ అగ్రదేశంగా ఎదగటానికి ఇది గొప్ప అవకాశం ఉందని అన్నారు. మొదటి నుండి ఎన్డీయేతో టీడీపీకి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. తనకు ఏ ఇజాలు తెలియవని, మానవత్వమే తన ఇజం అని ఎన్టీఆర్ అన్నారని గుర్తు చేశారు. తన జీవితంలోనే ఇదొక గొప్ప సందర్భమని అన్నారు. ఎన్నికల సమయంలో కీలక ప్రచార సభల కోసం మోడీ వచ్చారని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌కు సరైన సమయంలో సరైన నాయకుడు దొరికారని, ఆయన నరేంద్ర మోదీ అని చంద్రబాబు పొగిడారు. నరేంద్ర మోదీకి విజన్, ఉత్సాహం ఉన్నాయని, పరిపూర్ణ కార్యదక్షత కలిగిన నాయకుడని అన్నారు. తన విధానాలన్నింటినీ నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం భారత్‌కు చాలా మంచి అవకాశమని, ఇప్పుడు మిస్ అయితే ఎప్పటికీ నష్టపోతామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.
'ఎన్డీయేను అధికారంలోకి తీసుకురావడానికి మోడీ రేయింబవళ్లు కష్టపడ్డారు. ఎన్డీఏ అద్భుత మెజారిటీ సాధించింది. ఎంతోమంది నేతలను చూశాను కానీ మోడీ లాంటి పవర్‌ఫుల్ నేతలను ఎక్కడా చూడలేదు. ఏపీలో మోడీ కీలక ప్రచార సభలకు హాజరయ్యారు. మేకిన్ ఇండియా విజన్‌తో దేశాన్ని ముందుండి నడిపించారు. మోదీ విజన్ వల్లే దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. అంతర్జాతీయ స్థాయిలోనూ భారత్ పేరు ప్రఖ్యాతులను మోదీ ఇనుమడింపజేశారు' అని చంద్రబాబు ప్రశంసించారు. మోదీ విజన్, సమర్థత దేశానికి ఎంతో అవసరని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి మోదీ ఎన్నో అద్భుత విజయాలు అందించారని, దేశంలో యువశక్తి ఐటీ రంగంలో దూసుకుపోతోందని ప్రస్తావించారు. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోదీ నాయకత్వం వహిస్తున్నారని, ఏం సాధించాలన్నా ఒక విజన్ ఉండాలని, మోదీ విజన్ ఉన్న నాయకుడని చంద్రబాబు మెచ్చుకున్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నూతన ఎంపీలు అందరినీ ఆయన అభినందించారు.

# ఎన్‌డీఏ అంటేనే సుపరిపాలన

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని నరేంద్రమోదీ అన్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం. దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం' అని మోదీ అన్నారు. ఇక ఔఆం అంటే 'న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు. దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టిందని మోదీ కొనియాడారు. ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. కానీ, మనకు ఓటమి లేదని దేశ ప్రజలకు తెలుసు. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటాపంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నానని మోదీ చురకలంటించారు.

# తెలంగాణలో నైరుతి ప్రభావంతో వర్షాలు

## పలుచోట్ల పిడుగుపాటు..9మంది మృత్యువాత

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పిడుగు పాటుకు 9మంది మృతి చెందారు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలకు ఒక్క మెదక్ జిల్లాలోనే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. నైరుతి రుతు పవనాల ప్రభావంతో?. తెలంగాణ మొత్తం మీద ఉరుములు పిడుగులతో కూడిన వానలు పడటంతో, ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పిడుగుపాటుతో నలుగురు మరణించారు. మెదక్ జిల్లా హవేళిఘన్‌పూర్ మండలంలోని శమ్నా పూర్ గ్రామానికి చెందిన శేట్టిబోయిన సిద్దయ్య (51), వొడంగుల నందు (22) దగ్గరలోని అడవిలోకి బుధవారం సాయంత్రం పొయ్యిల కట్టెలు తేవడానికి వెళ్లారు. వారి ఇద్దరి మీద పిడుగు పడటంతో, ఇద్దరూ కూడా అక్కడికక్కడే మరణించారు. గ్రామస్థులు ఎంత వెతికినా బుధవారం రాత్రి వరకు వారి ఆచూకీ దొరక లేదు. గురువారం ఉదయం గ్రామస్తులంతా కలిసి వెతకగా, సిద్దయ్య, నందు ఇద్దరు కూడా విగతజీవులుగా అడవిలో ఉన్న చిన్న గుట్ట పైన కనిపించారు. మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండలంలోని పీర్లతండాకి చెందిన దలావత్ గెమ్యా నాయక్ (55), తన గ్రామా శివారున పొలంలో పనిచేస్తుండగా ఉడుములు పిడుగులతో భారీ వర్షం పడటంతో, తడవకుండా ఉండటానికి చెట్టు కిందికి పరిగెత్తాడు. చెట్టు మీద పిడుగు
పడటంతో, గెమ్యా నాయక్ అక్కడిక్కక్కడే మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలో రైతు కూలి మరణించాడు. పక్కనే ఉన్న కర్నాటకకు చెందిన బిల్లిపురం గోపాల్ (40), కోహిర్ గ్రామంలో కూలికి వచ్చాడు. తాను పొలంలో పనిచేస్తుండగా, ఉరుములు పిడుగులతో కూడిన భారీ వర్షం రావటంతో, తాను చెట్టు కిందికి పరిగెత్తుతుండగా పిడుగుపడి అక్కడిక్కక్కడే మరణించాడు. పొట్టకూటి కోసం కూలికి వచ్చిన వ్యక్తి, పిడుగుపడి మరణించడంతో కుటుంబం విషాదంలో మునిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లలో నలుగురు చనిపోగా, నాగర్ కర్నూల్ జిల్లాలో మరొకరు మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలానికి చెందిన భార్యాభర్తలు, అనక సంతోష్ (26), భార్య స్వప్న (22) తమ గ్రామమమైన డొంకర్ గాం శివారులో వారి పొలములో పనిచేస్తుండగా వారిపై పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామానికి చెందిన మూడరపు ప్రవీణ్ (26) పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఇదే జిల్లా తానూరు మండలం ఎల్వత్‌కి చెందిన మాగీర్వాడ్ శ్రీ (13) అనే అబ్బాయి కూడా మృతి చెందాడు. నాగర్ కర్నూల్ జిల్లాలో వెల్దండ గ్రామంలోని దిల్వార్పూర్ కు చెందిన జంగమ్మ (40) తన భర్త కృష్ణయ్య, తల్లి జంగిలి ఈదమ్మతో కలిసి వారి పొలంలో పత్తి విత్తనాలు పెడుతుండంగా, వారి పై పిడుగుపడి జంగమ్మ అక్కడిక్కడే మృతి చెందింది. కృష్ణయ్య, ఈదమ్మ కూడా తీవ్ర గాయాలతో, అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.

# కాంగ్రెస్ గూటికి చేరుకున్న విశాల్ పాటిల్

♦వందకు చేరిన కాంగ్రెస్ సీట్ల సంఖ్య ♦స్వాగతించిన మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
భారత్‌లో రాజకీయ సమీకరణాలు రోజురోజుకి మారుతున్నాయి. తాజాగా మహారాష్ట్రలో రెబల్ ఎంపి విశాల్ పాటిల్ తిరిగి తన సొంత పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. విశాల్ పాటిల్ మద్దతుతో లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపిల సంఖ్య 100కి చేరింది. వికాస్ పాటిల్ మద్దతును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. విశాల్ పాటిల్, విశ్వజిత్ కదమ్‌లు గురువారం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కలిశారని, పార్టీకి తాను మద్దతు ప్రకటిస్తున్నట్లు విశాల్ పాటిల్ తెలిపారని ఖర్గే వెల్లడించారు. మహారాష్ట్ర వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమిలో సీట్ల ఒప్పందంలో భాగంగా మహారాష్ట్రలోని సాంగ్లీ నియోజకవర్గం శివసేన యుబిటికి కేటాయించారు.దీంతో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వసంత్‌దాదా మనవడైన విశాల్ పాటిల్ కాంగ్రెస్‌పై తిరుగుబాటు ప్రకటించారు. సాంగ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్య అభ్యర్థిగా బరిలోకి



దిగారు. బిజెపి అభ్యర్థి సంజరు కాకా పాటిల్‌పై విజయం సాధించారు. సీట్ల ఒప్పందానికి ముందే శివసేన వర్గానికి చెందిన ఉద్ధవ్ థాకరే సాంగ్లీ నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పలుమార్లు ఉద్ధవ్ థాకరేను కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో విశాల్ పాటిల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటిం చారు. మరో నేత పప్పూయాదవ్ కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలపను న్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు పప్పు యాదవ్ తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. అయితే సీటల ఒప్పందంలో భాగంగా పూర్ణియా సీటు ఆర్‌జెడికి కేటాయిం చారు. దీంతో పప్పు యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.



# ప్రజావాణి పునఃప్రారంభం

## ఆర్జీలు ఇచ్చిఏందుకు వచ్చున జనం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం పునః ప్రారంభమైంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ వల్ల తాత్కాలికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే గురువారంతో ఎలక్షన్ కోడ్ ముగియడంతో నేటి నుంచి ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డి తెలిపారు.గతంలో వలే మంగళ, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రభుత్వ దృష్టి తీసుకురవాచ్చున్నారు. ప్రజావాణిలో వచ్చిన వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారాలు చూపాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కాగా, ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ప్రతిరోజూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తాను కూడా ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తానని తెలిపారు. అయితే మొదటి రోజు మినహా ఆయన ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం గమనార్హం. అదేవిధంగా రోజూ నిర్వహిస్తామన్న కార్యక్రమాన్ని వారంలో రెండు రోజులకు కుదించారు.

# ఇద్దరు యువకులను కత్తులతో పొడిచి చంపిన బీజేపీ నేతలు..

**హైదరాబాద్,నేటిధాత్రి:**
వాట్సప్ గ్రూప్ నుండి తొలగించారని ఇద్దరు యువకులను బీజేపీ నేతలు కత్తులతో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్‌ఎస్ నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. పది నిముషాలు సరదాగా కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాల్సింది పోయి, పక్కా ప్లాన్ ప్రకారం పదునైన కత్తులతో దాడి చేసి ఇద్దరు అమాయకులను బీజేపీ నేతలు హతమార్చడం దారుణమన్నారు ఆర్‌ఎస్పీ. దేశం కోసం.. ధర్మం కోసం అంటూ రోజూ బాకా ఊదుకుంటూ యువతకు మీరు నేర్పింది హత్యారాజకీయాలేనా ఆచారి గారు..? అంటూ ఆర్‌ఎస్పీ నిలదీశారు. ఇది యాధృచ్ఛికంగా జరిగిన హత్య కాదు.. మేం చెప్పినట్లు చేయకపోతే మిమ్ముల చంపి చెట్లకు వేలాడదీస్తాం జాగ్రత్త అని వార్నింగ్ ఇవ్వడం కోసం చేసిన పాశవిక హత్య అని ఆర్‌ఎస్పీ పేర్కొన్నారు. ఈ సంఘటనలో హంతకులతో పాటు వాళ్ల నాయకుల పాత్రను కూడా లోతుగా పరిశీలించి నిందితులు అందరినీ పీడీ యాక్టులో బుక్ చేసి జైల్లోనే పెట్టాల్సిందిగా తెలంగాణ డీజీపీని ఆర్‌ఎస్పీ డిమాండ్ చేశారు. హత్యా రాజకీయాలు చేస్తున్న పార్టీలను గ్రామాల్లో పాతర పెట్టాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఆర్‌ఎస్పీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

### అసలేం జరిగిందంటే..?

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గొవిందాయిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నేత జల్కం రవి ఈ నెల 4న పుట్టిన రోజు వేడుకలు చేసుకొని ఆ ఫొటోస్ తమ గ్రామ వాట్సప్ గ్రూపులో షేర్ చేశాడు. దీనిపై అభ్యంతరం తెలిపిన యువకులు శేషిగారి శివ గౌడ్ (24), గుండెమోని శివ గౌడ్ (29) ఆ ఫొటోస్ డిలీట్ చేసి, జల్కం రవిని గ్రూపులో నుండి రిమూవ్ చేశారు. దీనిపై మాట్లాడేందుకు జల్కం రవి, బీజేవైఎం నేత పల్లె రాజు గౌడ్‌తో పాటు ఆ యువకులను తన వెంచర్‌లోని ఆఫీసుకు పిలిచాడు.
అక్కడ నలుగురు మందు తాగుతూ, జల్కం రవి ఆ యువకులను నా ఫొటోస్ డిలీట్ చేసి, నన్ను గ్రూప్ నుండి ఎందుకు రిమూవ్ చేశారంటూ అడిగాడు. ఈ విషయంలో మాట మాట పెరిగి జల్కం రవి, పల్లె రాజు గౌడ్ ఆ యువకులపై కత్తులతో దాడి చేసి విచక్షణారహితంగా నరికి చంపారు.



# మెరుగైన వైద్యం అందించాలి

## రామంతాపూర్ ఘటనపై స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
రామంతాపూర్ ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ఆయుష్ డిపార్ట్‌మెంట్ కమిషర్‌ణు విచారణ జరపాలని మంత్రి ఆదేశించారు. గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కాగా, ప్రభుత్వ దవాఖానలో స్లాబు పై పెచ్చులు ఊడి పోయి ఇద్దరు గాయపడ్డారు . ఈ విషాదకర సంఘటన రామాంతపూర్‌లోని డీకే గవర్నమెంట్ హోమియోపతిక్ హాస్పిటల్‌లో చోటు చేసుకుంది. మెడికల్ హాస్పిటల్లో పేషెంట్ వార్డులోని పైకప్పు పెచ్చులు ఊడి ఇద్దరు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థినుల తలలు పగిలాయి. ఒక విద్యార్థినికి స్వల్ప గాయాలు కాగా, మరో విద్యార్థినికి తలపై తీవ్ర గాయాలయ్యాయి.

# ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా రాష్ట్రం

▶▶రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి

▶▶ప్రపంచ వరి సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు 250 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌లో వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, విదేశీ ఎగుమతుల పెంపుపై చర్చించనున్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, ఆహార భద్రత లక్ష్యాలుగా మేధోమథనం జరుగనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమన్నారు. ఇటీవలే దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తి థాయ్‌లాండ్‌తో సమానమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమది రైతు అనుకూల ప్రభుత్వమని చెప్పారు. వ్యవసాయానికి అన్ని రకాలుగా ప్రభుత్వం మద్దతు ఇస్తున్నదని తెలిపారు. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కనీస మద్దతు ధరకు సేకరిస్తున్నదని వెల్లడించారు. వివిధ పథకాల కింద పౌష్టికాహారం పోర్టిఫికేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 3 వేల అత్యాధునిక రైస్ మిల్లులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో నీటిపారుదల వనరులు పెరుగుతున్నాయని తెలిపారు.

# సిరిసిల్ల సహకార బ్యాంక్ బీఆర్ఎస్ కైవసం

**రాజన్నసిరిసిల్ల,నేటిధాత్రి:**
సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవి బీఆర్‌ఎస్ కైవసమైంది. చైర్మన్‌గా రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా అడ్డగట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింగిల్ నామినేషన్ దాఖలుతో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవమైంది. కాగా, కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జయకేతనం ఎగురవేసింది. 12 డైరెక్టర్ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల్లో 8 స్థానాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, ఇద్దరు ఇండిపెండెంట్లు, బీజేపీ, కాంగ్రెస్ తరఫున ఒక్కో అభ్యర్థి గెలుపొందారు. గెలిచిన ఇద్దరు ఇండిపెండెంట్లలో ఒకరు గుడ్ల సత్యానందం బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. దీంతో బీఆర్‌ఎస్ మద్దతుదారుల సంఖ్య 9కి చేరింది. ఈ క్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్‌ఎస్ ప్యానల్ మాత్రమే నామినేషన్ దాఖలు చేసింది. సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ఏకగ్రీవమైంది. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహం ఫలించింది. ఎన్నికల ముందు రెండు రోజులుగా ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వారికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999